విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శనివారం 31 ఆగస్టు 2024 8 పేజీలు

నెల రోజులలో కృష్ణా జలాలు సరఫరా చేయకుంటే కిడ్నీ బాధితులతో ఛలో అమరావతి

- ఏ కొండూరు మండలంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి
- సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: నెల రోజులలో కృష్ణా జలాలను సరఫరా చేయకుంటే కిడ్నీ బాధితులతో కలసి ఛలో అమరావతి కార్యక్రమం నిర్వహిస్తామని, బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కలిసి కిడ్నీ బాధితుల వ్యధలు తెలియ జేస్తామని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ తెలిపారు. శుక్రవారం విజయవాడ హనుమాన్ పేట దాసరిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శంకర్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు పోతున్నా కిడ్నీ బాధితుల వ్యధలు పాలకు లకు పట్టడంలేదని, కూత వేటు దూరంలో కృష్ణా జలాలు వున్నా సరఫరా చేసే నాధులు కరువయ్యా రని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణ పాదయాత్ర ద్వారా గ్రామగ్రామాన గిరిజ నులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడం జరిగిందని, తిరువూరు నియోజకవర్గం, ఎ.కొండూరు మండలం, గంపలగూడెం మండలాలు కిడ్నీ బాధితుల ఆవాస కేంద్రాలుగా మారిపోయాయని చెప్పారు. 5సంవత్సరాల కాలంలో ఎ. కొండూరు, చీమలపాడు, గంపల గూడెం మండలం, అనుమల్లంక గ్రామ, దళిత, గిరిజన తండాల్లో 300మందికి పైగా ఊపిరి వదిలారని, వందలమంది గిరిజన తండాల్లో కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. తాము త్రాగుతున్న మంచినీళ్ళే కభళిస్తున్నాయని తెలిసినా, ఫ్లోరైడ్, సిలికాన్ కలుషిత నీరు తమ ఆరోగ్యాన్ని ధ్వంసం చేస్తున్నా కన్న ఊరి మీద ప్రేమ వదలలేక, తమ ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోతున్నా స్వంత ఊరిలోనే జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఒక్క ఎ.కొండూరు మాత్రమే కాకుండా తిరువూరు నియోజకవర్గం మొత్తానికి కృష్ణాజలా లను సరఫరా చేస్తాం అని చెప్పిన "నాటి ప్రభుత్వాల మాటలు నీటి మూటలు"గా మారిపోయా యని విమర్శించారు.

-మిగతా 2 లో ...

ఇసుక స్టాక్ యార్డ్‌ల వద్ద నిఘా పెట్టండి

- ఇసుక సరఫరాలో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించం
- యార్డుల్లో టోకెన్లు లేని వాహనాలను గుర్తిస్తే సీజ్
- కీసర స్టాక్ పాయింట్ ఇన్‌ఛార్జ్ సస్పెన్షన్, జేసీబీ కాంట్రాక్ట్ రద్దు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.సృజన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఇసుక సరఫరా విధానంలో అత్యంత పారదర్శకతను పాటించాలని స్టాక్ యార్డ్‌ల వద్ద గట్టి నిఘా పెట్టాలని ఎలాంటి అవకతవకలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని, టోకెన్లు లేని వాహనాలు స్టాక్ యార్డుల్లో గుర్తిస్తే తక్షణమే స్వాధీనం చేసుకుని స్టాక్ యార్డ్ ఇన్‌చార్జులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జీ.సృజన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఇసుక సరఫరాపై రాష్ట్ర గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనాతో శుక్రవారం వీడియోకాన్ఫ రెన్స్‌లో పాల్గొన్న అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానంలో మరింత పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించడంతో పాటు ఇసుక సరఫరాపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. కీసర, మోగులూరు, చెవిటికల్లు, అనుమంచి పల్లి, పోలంపల్లి స్టాక్ పాయింట్ నుండి చేస్తున్న ఇసుక సరఫరాపై రెవెన్యూ, పోలీస్, ఇంటెలిజెన్స్, మైనింగ్ అధికారులు పూర్తి పర్యవేక్షణ చేయాలని సూచించారు. స్టాక్ యార్డ్‌ల వద్దఅక్రమాలు జరుగుతున్నట్లు వస్తున్న వార్తలపై వాస్తవాలను పరిశీలించడం జరిగిందన్నారు.

-మిగతా 2 లో ...

వనమహోత్సవంలో మొక్కలు నాటాలి

- మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో హైనీ స్కూల్ ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర మొక్కలు నాటి మొక్కలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి. పచ్చదనం పెంపొందించాలని, భావితరాలను కాపాడాలని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కల పరిరక్షణ బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఆధునిక ప్రపంచంలో చెట్లు నరకడం, అడవులు తగ్గిపోవడం కారణంగా తుఫాన్లు, వరదలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు ఎంతో నష్టం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో 26 శాతం గా ఉన్న పచ్చదనం 50 శాతంకు పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం అన్నారు. కృష్ణాజిల్లాలో 9.8 శాతం అడవుల విస్తీర్ణం ఉందని, దీనిని మరింత విస్తరింపచేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో విరివిగా మొక్కలు నాటాలని ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి అన్నారు. ప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద పచ్చదనం పెంపునకు సహకారం అందిస్తుందని, అర్బన్ ఫారెస్ట్రీ అభివృద్ధికి పట్టణాల్లో పార్కులు, ఖాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటి గ్రీన్ టాప్ పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కేరళలో వరదలు సంభవించాయని, అడవులు తగ్గిపోవడం కారణంగా విశ్లేషించారన్నారు.

-మిగతా 2 లో ...

కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

మంత్రికి సీపీఐ నాయకుల వినతి

విశాలాంధ్ర-వినుకొండ: గత 19 సంవత్సరాలుగా వినుకొండలోని ఆజాద్ నగర్ కాలనీకి మౌలిక వసతులు లేక అక్కడ ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను శుక్రవారం సచివాలయంలో కలిసి వారికి ఆజాద్ నగర్ కాలనీ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. రామకృష్ణ మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గంలో ఇళ్ళు లేని పేదవాళ్లందరూ అన్యాక్రాంతమైన ఆజాద్ నగర్ కాలనీలో సీపీఐ ఆధ్వర్యంలో 2006లో భూ పోరాటం చేసి సుమారుగా 6000 ఇళ్ళు నిర్మించు కొని ఉంటు న్నారని, నేటికీ వీరు ఇక్కడ ఇల్లు నిర్మించుకొని 19 సంవత్సరాలు అవుతున్న కాలనీ ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ఈ ప్రాంతంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి ఆజాద్ నగర్ కాలనీకి మౌలిక వసతులు అయినటువంటి కరెంటు, మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ, మొదలగు సౌకర్యాలు కల్పించాలని మంత్రికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వినుకొండ నియోజకవర్గం కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, మల్లికార్జున పాల్గొన్నారు.

బైపాస్, రహదారుల నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలి

- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కాజా-గొల్లపూడి, చిలకలూరిపేట బైపాస్ నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలి. పెదకాకాని వద్ద గుంటూరు ప్రవేశ మార్గం టెండర్ల పని పూర్తి చేయాలని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. సిఆర్‌డిఏ కమిషనర్ కాటమనేని భాస్కర్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏ ఐ) గుంటూరు పీడీ పార్వతీశం గుంటూరులోని స్థానిక ఎంపీ కార్యాలయంలో శనివారం విడివిడిగా కలిశారు. ఈ సందర్భంగా పెదకాకాని నుంచి గుంటూరులోకి ప్రవేశించే మార్గం ఏర్పాటు చేయడం పైన నేషనల్ హైవే అధికారులతో పెమ్మసాని మాట్లాడారు. గుంటూరులోకి రాకపోకలు సాగించే విధంగా ఆ మార్గాన్ని సుగమం చేయాలని, త్వరలోనే టెండర్లు పూర్తిచేయాలని ఆదేశాలు ఇచ్చారు.

-మిగతా 2 లో ...

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించిన ఘనత సీపీఐదే

- నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలో ఇళ్ళు లేని నిరుపేదలకు భూ పోరాటాలు నిర్వహించి ఇళ్ళ స్థలాలను ఇప్పించిన ఘనత సీపీఐకే దక్కుతుందని ఆ పార్టీ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి అన్నారు. స్థానిక మల్లయ్యలింగంభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుంటూరు శారదా కాలనీ, డీఎస్ నగర్, కేవీపీ కాలనీ, ఐబీడీ కాలనీ, నల్లచెరువులో నివాసాలు ఉంటున్న వారి ఇళ్ళకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని,

-మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

కిడ్నీ బాధితులతో ఛలో అమరావతి (మొదటిపేజీ తరువాయి)

డయాలసిస్‌తో సంబంధం లేకుండా కిడ్నీ బాధితులకు నెలకు రూ.10 వేలు పింఛన్ ఇవ్వాలని, మరణించిన బాధిత కుటుంబాలకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియోతో పాటుగా ఒక హెక్టార్ భూమి, ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కిడ్నీ బాధితులకు పౌష్టికాహారం అందించాలని, డయాలసిస్ సెంటర్లలో అనుభవజ్ఞులైన వైద్య సిబ్బందిని నియమించి అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని కోరారు. ఏ.కొండూరు మండలంలో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఏర్పాటుచేసి గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.సీపీఐ ఆధ్వర్యంలో పాడెక్కుతున్న ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని ఎ.కొండూరు డయాలసిస్ సెంటర్ నుండి విజయవాడ లెనిన్ సెంటర్ వరకు ప్రజా ఆరోగ్య పరిరక్షణ పాదయాత్ర జయప్రదంగా సాగిందన్నారు. పాదయాత్రకు సహకారం అందించిన పార్టీ నాయకత్వానికి, పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపిన వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్, ఎ.కొండూరు మండల కార్యదర్శి మేకల డేవిడ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుట్టి రాయప్ప, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చుండూరు వెంకట సుబ్బారావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవింద రాజులు, సీపీఐ జిల్లా నాయకులు తాడిపైడియ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక స్టాక్ యార్డ్‌ల వద్ద నిఘా పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారుల నివేదికల ఆధారంగా కీసర, మోగులూరు స్టాక్ పాయింట్ ఇన్‌చార్జులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. దీనితో పాటు ఆయా స్టాక్ పాయింట్ల వద్ద లోడింగ్ చేస్తున్న జేసీబీల కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని ఆదేశించారు. స్టాక్ యార్డుల్లో ఇసుక సరఫరా, నిల్వలకు సంబంధించిన నివేదికలు ఎప్పటికప్పుడు ప్రదర్శించడంతో పాటు ఆన్‌లైన్‌లో ఉంచాలన్నారు. వెబ్‌సైట్లో రిజిస్టరయిన వాహనాలకు మాత్రమే బుకింగ్ చేయాలని, ఇన్‌వాయిస్ లేని వాహనాలను స్టాక్‌పాయింట్ల వద్దకు అనుమతించవద్దని, టోకెన్లు లేకుండా ఇసుక నింపుతున్న వాహనాలను గుర్తిస్తే స్వాధీనం చేసుకుని చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇసుక స్టాక్ పాయింట్లలో ఎలాంటి అనధికార కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు తన దృష్టికి వస్తే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదన్నారు. బుకింగ్‌కు మించి అధికలోడ్ చేస్తున్నట్లు గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు. అధిక లోడింగ్ చేసినట్లు గుర్తించిన 21 వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎప్పటికప్పుడు ఇసుక వాహనాలను సమీపంలోని వే బ్రిడ్జిల ద్వారా తూకాన్ని సరిచూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

వనమహోత్సవంలో మొక్కలు నాటాలి

(మొదటిపేజీ తరువాయి)

సముద్రతీరం వెంబడి మడ అడవులు భూమి కోతను అరికడతాయి కనుక వాటిని పరిరక్షించ వలసిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చెట్ల గొప్పతనం తెలుసుకొని ఇళ్లలో మొక్కలు నాటాలని, పిల్లలకు అవగాహన కల్పించాలని, భావితరాలను కాపాడాలని సూచించారు. 20 ఏళ్ల క్రితం ఎంతో దూరదృష్టి తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పచ్చదనం పరిశుభ్రత వంటి కార్యక్రమాలు చేపట్టారని మంత్రి గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన నియోజకవర్గంలో 40 వేల మొక్కలు నాటాలని బండి రామకృష్ణ కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బందరు ఆర్డీఓ ఎం. వాణి, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, స్థానిక నాయకులు బండి రామకృష్ణ, గొర్రిపాటి గోపీచంద్, బాబాప్రసాద్, కుంచె దుర్గాప్రసాద్, లంకె నారాయణ ప్రసాద్, గోపు సత్యన్నారాయణ, ఇలియాస్ పాషా, ఎంఈఓ దుర్గాప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాస్, హైనీ స్కూల్ యాజమాన్య ప్రతినిధులు జాషువా, ప్రసన్నకుమార్, ఎల్. మోజెష్, వైటి గ్లోరీ తదితరులు పాల్గొన్నారు.

బైపాస్, రహదారుల నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలి

(మొదటిపేజీ తరువాయి)

అలాగే గుంటూరు పరిసరాల్లో అభివృద్ధి పరుగులు పెట్టాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గతంలో ప్రారంభమైన, ప్రారంభం కాకుండా ఆగిన పలు నిర్మాణాలన్ని త్వరలో పూర్తి కావాలని పెమ్మసాని వివరించారు. రాజధాని ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల నిర్మాణాలు జరుగుతూ న్నాయి.వందలాది వాహనాలు నిత్యం రాకపోకలు సాగించే ఈ తరుణంలో ప్రస్తుతం కరకట్ట మార్గం ఒకటే అందుబాటులో ఉంది. ఈ క్రమంలో భవిష్యత్తు రద్దీ దృష్ట్యా రాజధాని ప్రాంతాల్లో రాకపోకలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణంపై పెమ్మసాని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రహదారుల నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటేనే పనులు వేగవంతం అవుతాయని సీఆర్డీఏ కమిషనర్ తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి మద్దతు అవసరమైనా తాను సహకరిస్తానని పెమ్మసాని ఈ సందర్భంగా తెలిపారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించిన ఘనత సీపీఐదే

(మొదటిపేజీ తరువాయి)

అలాగే సీపీఐ సాగించిన భూ పోరాటాల ద్వారా సుద్దపల్లిడొంక, ప్రగతినగర్, చౌడవరం పరిధిలోని చంద్ర రాజేశ్వరరావు నగర్ కాలనీవాసుల ఇళ్ళకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. శారదా కాలనీ 32 లైన్లతో 1977లో ఏర్పాటు చేశారని, అప్పటినుంచి అనేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందని అన్నారు. గుంటూరు నగర పరిధిలో నివాసం ఉంటున్న ప్రజల ఇళ్ళకు పట్టాల సౌకర్యంతో పాటు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవా లని, లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందిస్తూ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీఇచ్చినట్లు మాల్యాద్రి తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు జి.సురేష్‌బాబు, సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, ఆకిటి అరుణ్‌కుమార్, రావుల అంజిబాబు, మంగా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కళాభారతీ శ్రీమతి జమున కళాపీఠం సాంస్కృతిక సేవ సంస్థ ఆధ్వర్యంలో సినీనటి శ్రీమతి జమున గారి 88వ జయంతి సందర్భంగా పేద విద్యార్థులకు పండ్ల పంపిణీ చేసిన కళాపీఠక వ్యవస్థాపక అధ్యక్షులు జి. లక్ష్మణరావు

ప్రకృతి సేద్యానికి చేయూత : కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆరోగ్యకర జీవనానికి స్వచ్ఛమైన ఉత్పత్తులు అందించడం తో పాటు పర్యావరణానికీ కొండంత మేలు చేసే ప్రకృతి సేద్యం దిశగా కదిలి, తమ ఆలోచనలు ఆచరణలో పెట్టి పది మందికీ ఆదర్శంగా నిలుస్తున్న రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.జీ.సృజన అన్నారు. నాన్ పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్(ఎన్‌పీఎం) దుకాణం ఏర్పాటు ద్వారా కషాయాలు, విత్తనాలు, లింగాకర్షక బుట్టలను ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు అందించేందుకు జి.కొండూరు మండలం చెవుటూరు గ్రామానికి చెందిన కంభంపాటి రమాదేవికి డీఆర్డీఏ అందించిన ఆర్థిక సహకారం చెక్కును శుక్రవారం కలెక్టర్ జేసీ డా. నిధిమీనా, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావుతో కలిసి అందజేశారు. ఈ సేద్యానికి అవసరమయ్యే కషాయాలు వంటివి తయారు చేసుకోలేని వారికి వీలుగా డీఆర్డీఏ ద్వారా ఔత్సాహిక రైతులతో దుకాణాల ద్వారా విక్రయానికి చొరవ చూపనున్నట్లు తెలిపారు.

ఘనంగా వన మహోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఏక్ పేడ్ మాకేనామ్ (అమ్మ కోసం ఒక మొక్క) అంటూ నగరంలో వన మహోత్సవ కార్యక్రమం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగింది. నగరంలోని సర్కిల్-1 పరిధిలోని పశ్చిమ నియోజకవర్గం భవానీపురంలో పార్లమెంట్ సభ్యులు పురందరేశ్వరి, 46వ డివిజన్ మిల్క్ ప్రాజెక్ట్ బస్‌స్టాప్ వద్ద నగర మేయర్ భాగ్యలక్ష్మి, సర్కిల్-2 పరిధిలోని 1వ డివిజన్ కెనాల్ బండ్ వద్ద సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు, సర్కిల్-3 పరిధిలోని తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు మొక్కలు నాటారు. పురందరేశ్వరి, నగర మేయర్ మాట్లాడుతూ పెరుగు తున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, కేవలం ఒకరోజు తోనే కాకుండా నిరంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించి పర్యావర ణాన్ని పరిరక్షించాలన్నారు. నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న 64 డివిజన్ల లోనూ ప్రతి ఒక్క డివిజన్ ప్రజా ప్రతినిధులు, నగర పౌరులు, విద్యార్థులు, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొని మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించే oదుకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

వనం మనం ప్రకృతి పిలుస్తోంది

విశాలాంధ్ర-తిరువూరు: నగర పంచాయతీ పరిధిలో ప్రభుత్వం చేపట్టిన వనం మనం- ప్రకృతి పిలుస్తోంది కార్యక్రమం శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో మరియు శ్రీ పొట్టి శ్రీరాములు పార్క్‌లో మొక్కలు నాటిన రెవిన్యూ డివిజనల్ అధికారి కె .మాధవి మున్సిపల్ చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయిగారు, మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ వెలుగోటి విజయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

రేపు ఉచిత నేత్రవైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయవాడ: గురునానక్ కాలనీ గురుద్వారా నందు స్వప్న కంటి వైద్యశాల ఆధ్వర్యంలో సెప్టెంబరు 1వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యశాల డాక్టర్ స్వప్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంటి పరీక్షలు, శుక్లం ఆపరేషన్లు చేయటం జరుగుతుందన్నారు. ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - చల్లపల్లి : గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ లో జరిగిన సంఘట నకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్న కుమారి డిమాండ్ చేసారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ బాత్రూం లో హిడెన్ కెమెరాలు అమర్చారని బాలికలు ఆందోళనకు దిగిన నేపథ్యంలో ఈ ఘటనపై ఆమె స్పందించారు. కోల్‌కత్తా జూనియర్ డాక్టర్ పై జరిగిన అఘాయిత్యాన్ని మరువక ముందే మన రాష్ట్రంలో ఇలాంటి సంఘటన జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందన్నారు. ఇలాంటి సంఘటనలు చూస్తుంటే దేశం ఎటు పోతుందో అని భయమేస్తుందన్నారు. ఈ సంఘటనపై అధికారులు పక్షపాతం లేకుండా విచారణ జరిపి నిందితులను శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు కంఠంనేని జ్యోత్స్న, నాగేంద్రమ్మ, కంచర్ల కుమారి లు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని ప్రముఖ వైద్యులు సమరం అన్నారు. శుక్రవారం న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలోఆత్మీయ చేయూత కార్యక్రమం ఘనంగా జరిగింది. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు తొమ్మిది రకాల పౌష్టికాహారంతో కూడిన కిట్ అందజేశారు.డాక్టర్ సమరం మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో అన్నసంతర్పణ సేవా సమితి అధ్యక్షుడు గుండు దిలీప్, హైకోర్టు న్యాయవాది రజనీ, అరవ రమేష్, రాధిక జీవీ.లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

పారాయణాలు ఆరోగ్యానికి మంచిది

విశాలాంధ్ర-విజయవాడ: విష్ణు, లలిత సహస్రనామ పారాయణాలు చేయటం ద్వారా ఆరోగ్యానికి మంచి జరుగుతుందనే నమ్మకం కలుగుతుందని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త వేముల హజారత్తయ్య గుప్తా అన్నారు. పి.గౌతమ్‌రెడ్డి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమాన్ని జేవీ.రెడ్డి, శ్రీహరి పర్యవేక్షించారు. కార్యక్రమం జయహో విజయ వాడ రెసిడెంట్స్ హెల్పింగ్ ఫౌండేషన్, శ్రీ సాయి బాబా మందిర కమిటీ, వేముల చారిటీస్, అర్బన్ జిల్లా ఆర్య వైశ్య మహిళా విభాగం, పూర్ణానందం పేట శ్రీదాసాంజనేయ కోదండరామాలయ కమిటీ, నాయి బ్రాహ్మణ వాద్య వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, భక్తులు శ్రావ్యంగా లలిత,విష్ణు సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా గానం చేసి తరించారు. ఆలయ కమిటీ తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర- విస్సన్నపేట టౌన్: పర్యావరణ పరిరక్షణ, సమతుల్యత కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు విస్సన్న పేటలోని పలు ప్రాంతాల్లో వనం-మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పలువురు సిబ్బంది, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు హాజరయ్యారు.

ఆక్విడేట్ వద్ద వరద ఉధృతి

విశాలాంధ్ర-అవనిగడ్డ : కృష్ణమ్మకు వరద ఉధృతి గంట గంటకు పెరుగు తుంది. పులిచింతల నుండి 3.40 లక్షల క్యూసెక్ల వరద వస్తుండటంతో ప్రకా శం బ్యారేజీ నుండి అవుట్ ఫ్లో 3,04, 675 క్యూసెక్లు దిగువకు విడుదల చేశా రని అవనిగడ్డ ఇరిగేషన్ శాఖ డిఈఈ రావెళ్ళ రవికిరణ్ చెప్పారు. శుక్రవారం ఉదయం ఆయన అవనిగడ్డలో మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్ ఫ్లో 3,21,396 క్యూసెక్లు నమోదు అయినట్లు చెప్పారు. అవుట్ ఫ్లో 3,04,675 క్యూసెక్లు కొనసాగుతుంద న్నారు. పశువులు, గొర్రెలు, మేకల కాపరులు తమ జీవాలను లంకలోనికి మేతకి తోలుకుపు వెళ్ళవద్దని, మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

గన్నవరం ఆగిరిపల్లి రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర-గన్నవరం : ప్రజల అసౌకర్యాన్ని గుర్తించి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో బిబి.గూడెం - తోటపల్లి రోడ్డు కి మోక్షం లభించింది. ఈ రోడ్డు పై ప్రయాణించేందుకు ప్రజలు పడుతున్న ఇబ్బందులు గమనించిన గన్న వరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ రహదారి కాంట్రాక్టర్ తో మాట్లాడి రూ.20 లక్షల వ్యయం తో ఈ రహదారికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని కోరారు. శుక్రవారం ఉదయం మరమత్తు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. యార్లగడ్డ మాట్లాడుతూ గతంలో రూ.29 కోట్లు ఈ రోడ్డు నిర్మాణానికి మంజూరు అయ్యాయన్నారు. బిబి గూడెం పై ఓవర్ నుండి తోటపల్లి వరకు 9.4 కిమీ మేర ఆర్అండ్ బి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పారు. కొంత మేర పనులు చేసినప్పటికీ కాంట్రాక్టర్ యలమంచిలి వెంకట రత్నంకు వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. దీంతో ఆయన పనులు ఆపేసారని చెప్పారు. ప్రజల ఇబ్బందుల్ని గుర్తించిన తాను కాంట్రాక్టర్‌తో చర్చలు జరిపి నిధులు మంజూరు చేయిస్తానని స్పష్టమైన హామీ ఇవ్వటం తో తనపై నమ్మకం ఉంచి రోడ్డు నిర్మాణానికి ముందుకు వచ్చారని అన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు 260 మంది పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చారని కానీ వారికి సెంటు స్థలం కూడా ఇవ్వలేని స్థితికి గత వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. వెయ్యి ఎకరాలకు పైగా భూములునిస్తే పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని, అది తన పని తీరుకు నిదర్శనమన్నారు. రాబోయే కాలంలో గన్న వరం దశ -దిశ మారుస్తానని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయ కులు దొంతు చిన్నా, మండవ లక్ష్మి, మేడేపల్లి రమ, బోయపాటి బుల్లియ్య, నల్లబాబు, పడమట రంగా రావు, యనమదల సతీష్, పాలడుగునాని, ఎర్రయ్య పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు. మరమత్తు పనులను ప్రారం భించే దుకు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద ఎమ్మెల్యే మొక్కలు నాటారు.

కాలుష్యాన్ని తరిమికొడదాం ఆరోగ్యంగా జీవిద్దాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెడన: మొక్కల్ని నాటుదాం, పర్యావరణానికి ఊపిరి పోద్దాం కాలుష్యాన్ని తరిమి కొడదాం ఆరోగ్యంగా జీవిద్దామని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వన మహోత్సవం సందర్భంగా శుక్రవారం మొక్కల నాటే కార్య క్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కాలుష్యం నివారణకు మహా కూటమి ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమం చేపట్టింద న్నారు. మున్సిపల్ కమిషనర్ మన్యం గోపాలరావు, కాలేజీ ప్రిన్సిపాల్, సచివా లయ ఉద్యోగులు, పేరిశెట్టి నాగ రవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ముస్లిం పేద కుటుంబాలకు శుభవార్త

విశాలాంధ్ర-తిరువూరు: పట్టణంలో నిరుపేద ముస్లిం కుటుంబానికి చెందిన పెళ్లి కూడా చేయలేని స్థితిలో వున్న పేద చెల్లెమ్మల వివాహానికి ఎటువంటి రుసుము లేకుండ షాది ఖానా ఫంక్షన్ హాల్ ఉచితంగా వినియోగించుకో వచ్చు మరియు వివాహానికి 200 మందికి భోజన సదు పాయం కూడా తన సొంత ఖర్చులతో చేస్తానని షాది ఖానా చైర్మన్ మస్తాన్ ఖాన్ తెలియజేశారు. తనకి స్ఫూర్తిదాయకమైన ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాస్‌రావు వారి అడుగుజాడల్లో నడుస్తానని తెలియజేశారు.

భారతీయ రైల్వేలతో అమెజాన్ ఇండియా ఒప్పందం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతీయ రైల్వేకు ఉన్న దృఢమైన ప్రాంతీయ నెట్‌వర్క్ ద్వారా అమెజాన్ ఇండియా ప్యాకేజీలను విశ్వసనీయతతో, మరింత వేగవంతంగా రవాణా చేసేందుకు, తమ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు, అమెజాన్ ట్రాన్స్‌పోర్టేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (అమెజాన్ ఇండియా), భారతీయ రైల్వేమంత్రిత్వ శాఖ ఒక అవగాహన ఒప్పం దం (ఎంఓయు)పై సంతకాలు చేసుకున్నాయి. అమెజాన్‌ఇండియా, ఇండియన్ రైల్వేలు సంయుక్తంగా ఒక ఆరిజిన్-డెస్టినేషన్ పెయిర్ కోసం హబ్, స్పోక్ మోడల్‌ను ఏర్పాటు చేసుకుని పని చేస్తాయి. రవాణా వ్యవస్థను మరింత పెంచుకునేందుకు అవసరమైన చర్యలను సంయుక్తంగా చేపడతాయి.

చిన్నారుల మృదంగ లయవిన్యాసం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : సంగీత విద్వాంసుడు లంక వేంకటేశ్వర్లు సంస్మరణార్థం లయ నాద కళా ప్రవంతి ఆధ్వర్యంలో శ్రీ శివరామకృష్ణ క్షేత్ర శ్రవణ సదన కళావేదికపై 29 నుంచి ఐదు రోజులపాటు జరుగు తున్న కార్యక్రమాల్లో శుక్రవారం సాయంత్రం చిన్నా రుల మృదంగ లయవిన్యాసం అందరి అభినందనలందుకుంటూ సాగింది. కె.విష్ణుమూర్తి శిష్య బృందమైన చిన్నారులు మిశ్రచాపు తాళంలో వివిధ గతులలో నాద పోషణ చేస్తూ స్పష్టమైన పలుకుతో పాఠాలను విన్యాస భరితంగా వాయించి శ్రోతల అభినందనలందుకున్నారు.

సెప్టెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-బంటుమిల్లి : సెప్టెంబర్ 14వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని బంటుమిల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టువారి మండల న్యాయ సేవా సాధికార కమిటీ చైర్మన్ మరియు మెజిస్ట్రేట్ ఎం భాస్కర్ రావు అన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో బార్ అసోసి యేషన్ న్యాయవాదులతో లోకదాలతో పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మెజిస్ట్రేట్ భాస్కరరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 14న జాతీయస్థాయిలో మెగా లోకదాలతో ను ఉన్నత కోర్టు వారి ఆదేశాల మేరకు నిర్వహించనున్నామన్నారు. ఇందుకు గాను కోర్టు పరిధిలో రాజీ పడదగ్గ కేసులను, లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు రాజీ చేసుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు యాళ్ల సోమశేఖర్ (శ్యాంబాబు), వీరభట్ల కుటుంబ శాస్త్రులు, పళ్లెం వీర వెంకటేశ్వర రావు, తమ్మన సురేష్, మోజస్ మరియు తదితరులు ఉన్నారు.

CHANGE OF NAME
I, ARAVAPALLI NAGASINDHU SRI (Old Name) D/O. ARAVAPALLI NAGESWARA RAO, R/o. D.No. 59/A-21/1-2/1, Dharani Apartments, Flat No. F-2, Shiridi Nagar, Patamata, Vijayawada, Krishna Dist. - 520 010, A.P. I have changed my name as **ARAVAPALLI NAGA SINDHU SRI** (New Name). Here after my name is known as **ARAVAPALLI NAGA SINDHU SRI.**

వైద్యానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చల్లపల్లి : చల్లపల్లికి చెందిన డయాలసిస్ పేషెం టుకు ఐవీఎం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ వేములపల్లి సురేష్ ఆర్థిక సహా యం అందించారు. చల్లపల్లి పడమర వైపునకు చెందిన డయాలసిస్ పేషెం ట్ పఠాన్ బాబులు వైద్య ఖర్చుల నిమిత్తం అతని కుమారుడు పఠాన్ కరిముల్లా ఖాన్ విజ్ఞప్తి మేరకు శు క్రవారం ఐవీఎం సురేష్ పురిటిగడ్డ లోని తమ కార్యాలయంలో రూ.15 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.

అందరికి సమాన్యాయమే వర్గీకరణ లక్ష్యం

విశాలాంధ్ర-గన్నవరం : సమాజంలో ఆర్థిక సమాన తలు తొలగి రాజ్యాంగ ఫలాలు చివరి వ్యక్తికి అందాలన్నదే వర్గీకరణ నినాదమని ఎమ్మార్పీఎస్ కృష్ణాజిల్లా సీనియర్ నాయకులు మంద వేణు మాదిగ అన్నారు. గురువారం తెలప్రోలు గ్రామంలో ఎమ్మార్పీఎస్ సమావేశం జరిగింది. ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పోరాట స్ఫూర్తితో 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు ధర్మాసను వర్గీకరణ న్యాయమైనదేనని తీర్పుని వ్వడం ద్వారా ఎస్సీల్లో ఉన్న అఖరిమనిషికి కూడా రిజర్వేషన్ ఫలాలు అందు తాయి అని అందరికీ సమన్యాయం జరుగుతుందని వర్గీకరణ వ్యతిరేకించే వ్యక్తులు సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని సహకరించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ గన్నవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎర్ర గుంట వినోద్ మాదిగ గన్న వరం మండల ఇన్‌ఛార్జి అరటిగడ్డ దేవదాసు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు కొప్పుల కామేశ్వరరావు, మాదిగ పులపాక భాస్కర్, మాదిగ చౌటుపల్లి భరత్, మాదిగ గ్రామం ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వికాస సమితి అధ్యక్షులు డీఆర్‌బీకీ సత్కారం

విశాలాంధ్ర-గుడివాడ : తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మచిలీ పట్నంలో పలువురు సాహితీ వేత్తలను జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ సత్కరించడం అభినందనీయమని, అందులో గుడివాడ తెలుగు భాషా వికాస సమితి సమన్వయకర్త, భారతీ సమితి అధ్యక్షులు డీఆర్‌బీ ప్రసాద్‌ను సత్కరిం చడం పట్ల పలువురు సాహిత వేత్తలు శుక్రవారం ఒక ప్రకటనలో అభినందలు తెలిపారు.

సబ్ ట్రెజరీ అధికారుల నిర్లక్ష్య వైఖరి నిరసన

విశాలాంధ్ర-అవనిగడ్డ : నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మధ్యాహ్నం అవనిగడ్డ ఆర్టీసీ డిపో వద్ద ఉద్యోగస్తుల నల్ల బ్యాజీలు ధరి ంచి నిరసన తెలియచేశారు. ఏపీపీటీడీ ఉద్యోగస్తుల పట్ల సబ్ ట్రెజరీ అధికా రులు నిర్లక్ష్య వైఖరి, ఉదాసీన వైఖరికి నిరసనగా శుక్రవారం మధ్యాహ్నం రీజ నల్ కార్యదర్శి కేసాని వెంకటేశ్వరరావు నాయకత్వంలో డిపో అధ్యక్షులు బాలాజీ, కార్యదర్శి కుమార్, రీజనల్ పబ్లిసిటీ సెక్రటరీ ముద్రగడ్డ వెంకట పిచ్చేశ్వరరావు, గ్యారేజీ కార్యదర్శి పసుపులేని శ్రీనివాస్, గ్యారేజీ అధ్యక్షులు పి చింతయ్యలతో పాటు మరో 30 మంది ఉద్యోగ స్తులు ధర్నాలో పాల్గొన్నారు. ట్రజరీ అధికారుల వైఖరిని ఖండిస్తూరాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు ఉద్యోగులు నిర్ణయాలు తీసుకో వడం జరిగిందన్నారు. ఏపీపీటీడీ ఉద్యోగుల పట్ల ట్రజరీ శాఖ ఉన్నత అధికారు లను నిరసిస్తున్నామన్నారు. ఆర్టీసీ డిపోలవద్ద ఎన్.ఎం.యూ ఉద్యోగ సంఘాల ఆందోళనలు చేపడుతున్నామన్నారు.

సామ్‌సంగ్ టీవీ ప్లస్ ఛానెల్ ఆఫరింగ్స్ విస్తరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తన పోర్ట్‌ఫోలియోలో ఆజ్ తక్ హెచ్ డి, ది లాలాన్‌టాప్ ను తీసుకువచ్చినట్లు సామ్‌సంగ్ టీవీ ప్లస్, వెల్లడించింది. సామ్ సంగ్ టీవీ ప్లస్, టీవీ టుడే నెట్‌వర్క్ మధ్య భాగస్వామ్యం, అత్యధిక నాణ్యత గల ప్రోగ్రామింగ్‌ను అందించడానికి, అధికంగా కనెక్ట్ చేయబడిన ప్రపంచంలో వీక్ష కుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి సామ్‌సంగ్ నిబద్ధ తను నొక్కి చెబుతుంది. 100 కంటే ఎక్కువ వేగవంతమైన ప్రత్యక్ష ప్రసార ఛానెల్ లను, భారతదేశంలోని మిలియన్ల మంది వినియోగదారులకు వేలాది ఆన్ డిమాండ్ చలనచిత్రాలు, టీవీ షోలను సామ్‌సంగ్ టీవీ ప్లస్ ఉచితంగా అందిస్తోంది.

మానవ మనుగడకు మొక్కే ఆధారం

విశాలాంధ్ర-ఏ కొండూరు: రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా చేపట్టిన వనం మనం కార్యక్రమం శుక్రవారం చీమలపాడు ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ పెద్దల సమ క్షంలో విద్యార్థుల చేత వనం మనం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేయించి దేశీయ వేప మొక్కలను పాఠశాల ఆవరణలో నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ తిరువూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి మనుబోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కే ఆధారమని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనం మనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని రాష్ట్రంలో 29%గా ఉన్న పచ్చదనాన్ని 50%గా పెంచే లక్ష్యంతో ప్రతి ఒక్క పౌరుడు దేశీయ వంటి మొక్కలు నాటాలని, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీపవన్‌కళ్యాణ్ పిలుపు నిచ్చిన నేపథ్యంలో శుక్రవారం చీమలపాడు ఉన్నత పాఠశాలలో చేపట్టారు. గ్రామ ప్రథమ పౌరురాలు సర్పంచ్ శ్రీమతి మోర్ల లక్ష్మీ సాంబశివ రావు, ఎస్ఎం సీ చైర్మన్ షేక్ నాగుల్ మీరా, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు బెజవాడ శంకర్, నాయకులు షేక్ ఆదం షరీఫ్, జనసేన పార్టీ గ్రామ అధ్య క్షుడు వల్లారప పూర్ణ, హరి, పాఠశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

91 ఏళ్ల వృద్ధుడిని కాపాడిన ఏఓఐ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తీవ్ర స్థాయి నాలుక క్యాన్సర్‌తో బాధపడుతున్న 91 ఏళ్ల రోగికి కానూరులోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏఓఐ)లో విజయ వంత ంగా చికిత్స చేశారు. రాధాకృష్ణమూర్తి సూరపనేని అనే స్టేజ్- 3 నాలుక క్యాన్సర్ పేషెంటుకు, డాక్టర్ సాయి స్నేహిత్ సంరక్ష ణలో రాడికల్ రేడియో థెరపీతో కూడిన కఠినమైన చికిత్స ప్రణాళికను అందించారు. సీఓఎస్ఐ దక్షిణాసియా సీఈఓ హరీష్ త్రివేది మాట్లా డుతూ, ఈ చికిత్స విజయవాడ వంటి ప్రాంతాల్లో ప్రపంచ స్థాయి క్యాన్సర్ సంరక్షణకు ఉన్న అవకాశాల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తుంద న్నారు. తమ బృందం అందించిన అసాధారణమైన చికిత్స పట్ల తాము ఎంతో గర్విస్తున్నామని విజయవాడ ఏఓఐ ఆర్సీవోవో మహేందర్ రెడ్డి అన్నారు. ఏఓఐ విజయ వాడ రేడియేషన్ ఆంకాలజీ డాక్టర్ సాయి స్నేహిత్ మాట్లాడుతూ ఈ కేసు వ్యక్తిగతీక రించిన సంరక్షణ ప్రణాళికల ప్రాముఖ్యతను, సంక్లిష్ట క్యాన్సర్ కేసులను ఖచ్చిత త్వంతో నిర్వహించగల తమ బృందం యొక్క సామర్థ్యాన్ని వెల్లడి చేస్తుందన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ పి.పార్థసారథి తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ప్రకారం గురువారం మధ్యాహ్న సమయంలో మధురానగర్ రైల్వేస్టేషన్ వద్ద మూసివేసి గేట్ నుండి రైల్వే ట్రాక్ దాటుతున్న సుమారు 35 నుండి 40 సంవ త్సరాలు వ్యక్తిని రైలు ఢీకొని వెళ్లటంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108కు సమాచారం అందించగా వారు వచ్చి పరిశీలించగా అప్పటికే మృతి చెంది నట్లు తెలిపారు. మృతుడు ఎత్తు 5.5తో తెలుపు రంగు కలిగి ఉన్నాడు. గుండు చేయిం చుకుని ఉన్నాడు.కుడి చెయ్యిపై పచ్చబొట్టు ఉంది. శరీరంపై ఆరంజ్ రంగు టీషర్టు, సిమెంట్ రంగు జీన్ ఫ్యాంట్ ధరించి ఉన్నాడు. వివరాలు తెలిసినట్లయితే రైల్వే పోలీస్ స్టేషన్‌లో గాని, 8897156153, 0866-2576006 సంప్రదించాలని కోరారు.

మాతా శిశు మరణాలకు భాధ్యత వైద్యాధికారులదే

జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.సృజన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సహేతుక కారణాలు లేని మాతా శిశు మరణాలకు వైద్యాధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, మరణాల్లో వైద్యుల లోపం గుర్తిస్తే చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని, మాతా శిశు ఆరోగ్యం ప్రాణాపాయ పరిస్థితి వరకు తీసుకు వచ్చి చివరి దశలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి పంపడం సరికాదని జిల్లా కలెక్టర్ డా.జీ.సృజన వైద్యాధికారులను సూచించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఈ ఏడాది జూన్ నెలలో మాతా శిశు మరణాలపై కలెక్టర్ శుక్రవారం సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు మరణాలపై తూతూ మంత్రంగా సమీక్షలు నిర్వహించ చడం నిష్ ప్రయోజనమన్నారు. మరణాలకు గల కారణాలపై ప్రతి ఒక్కరు ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళ గర్భం దాల్చిన నాటి నుండి బిడ్డ పుట్టి ఏడిగే వరకు అనుక్షణం కంటికి రెప్పల కాపాడుతూ అనారోగ్యాల పాలవ్వకుండా చూసేందుకు ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికి మరణాలు సంభవించడం బాధకరమన్నారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే మరణాలు సంభవిస్తున్నాయనే భావన ప్రజల్లో కలగరాదని, మాతా శిశు మరణాలు పునరా వృతం కాకూడదని, వైద్యుల నిర్లక్ష్యంతో మరణాలు సంభవించినట్లు గుర్తిస్తే సంబంధిత వైద్యాధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.సుహాసిని, జిజిహెచ్ వైద్యులు డా.సౌజన్య, డా.సబిత, డా.మదీన అహ్మద్, జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డా.అమృత, డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డా.హిందుమతి, టీబీఎంవో డా.పద్మావతి పాల్గొన్నారు.

ఫియోనా రిఫైన్డ్ అయిల్‌ను మార్కెట్ లో విడుదల చేసిన లావణ్య త్రిపాఠి

విశాలాంధ్ర -విజయవాడ లబ్బీపేట: ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (బంగే ఇండియా), ఫియోనా రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్, ఫియోనాను సినీ నటీ లావణ్యా త్రిపాఠి విజయవాడలో ప్రారంభిం చారు. ఈ సందర్భంగా లావణ్య త్రిపాఠీ మాట్లాడుతూ "ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ లాంచ్ లో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. నాకు, వంట అనేది నా కుటుంబానికి ఆరోగ్యకం మైన, రుచికరమైన ఆహారం అందించడం.ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి ఇంట్లో పియోనా ప్రధాన ఎంపికగా మారుతుందని నేను విశ్వసిస్తు న్నన్నారన్నారు. ఈ రెండు ముఖ్యమైన మార్కెట్లలో పియోనాను విస్తరించాలనే మా నిర్ణయం వెనుక ఇది ప్రధాన కారణమన్నారు. పియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ అయిల్ యొక్క ఏ కిష్టమైన ప్రయోజనాలను ఆంధ్రప్రదేశ్ అందించడం మాకు చాలా సంతోషంగా ఉందని, పెరుగుతున్న ఈ మార్కెట్లో దీనికి నుంచి ఆదరణ లభిస్తుందని విశ్వసిస్తునీ వివరించారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆర్‌బిఐ నిర్వహించే క్విజ్ పోటీలను డిగ్రీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జీ. సృజన అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 90 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా డిగ్రీ విద్యార్థులకు నిర్వహిస్తోన్న క్విజ్ పోటీల్లో భాగంగా ఇందుకు సంబంధించిన గోడ పత్రికను కలెక్టర్ శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ క్విజ్ పోటీలకు ప్రతి కళాశాల నుంచి ఎంతమందైనా టీమ్‌గా రిజిస్టర్ చేసుకోవచ్చని, ఒక బృందానికి కనీసం ఇద్దరుండాలని, సెప్టెంబర్ 17వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్, రాష్ట్ర స్థాయి, జోనల్, తుది రౌండ్‌లు ఉంటాయని, విజేతలకు వివిధ స్థాయిల్లో రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకు నగదు బహుమతులుంటాయని లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రియాంక తెలిపారు. జేసీ డా.నిధి మీనా, డీటీసీ ఎం.పురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ: సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి చేపట్టబోతున్న ఎస్సీ ఎస్టీ వర్గీకరణ తక్షణమే ఉపసంహరించుకోవాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూపు డిమాండ్ చేశారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం దళిత బహుజన పార్టీ ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మేరకు సెప్టెంబర్ 2వ తేదిన అన్ని మండలాల్లో సమితి సభ్యులు పాల్గొని తహసీల్దార్‌కి, స్థానిక ప్రజాప్రతినిధులకు వినతి వినతి పత్రాలు అందజేయనున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 11న జిల్లా కలెక్టర్ కార్యాల వద్ద ధర్నా నిర్వహించాల్సిందిగా సమితి సభ్యులకు పిలుపునిచ్చారు.అక్టోబర్ రెండవ వారంలో సచివాలయాన్ని ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి కార్యాలయాలను నివాసాల వద్ద నిరసన, చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. దళిత బహుజన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు డీఆర్‌జికే బాబు, మహిళా విభాగం అధ్యక్షురాలు మాదే సుజాత, బాపట్ల ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సలహాదారుడు వి. రామ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెలబ్రిటీ, ఉన్నత స్థాయి వాళ్ళకు ఇలా జరిగితే సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుంది

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఉన్నత చదువులు చదువుకున్న వైద్యురాలు సినీ నటి జిత్వాని కి జరిగిన అన్యాయం గమనిస్తే ఎలాంటి వ్యవస్థలో మనం ఉన్నామనేది అర్థమవుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నేతి మహేశ్వరరావు అన్నారు.శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రులతో పరిచయం ఉన్న జిందాల్ మన రాష్ట్రాన్నే ఎంచుకోవడంలో అర్థం ఏంటని ప్రశ్నించారు. ఒక సెలబ్రిటీ,ఉన్నత స్థాయి నాయకులకే రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఉంటే ఇంకా సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవడానికి కష్టంగా ఉందన్నారు. రాజ్యాంగబద్ధంగా పనిచేయాల్సిన పోలీసులు వ్యవస్థలు గూండాలు చేసే సెటిల్మెంట్లు తరహా ఉద్యోగం చేయడం అంటే సిగ్గు అనిపించడం లేదా అని నిలదీశారు.ఒత్తిళ్లకు లోనై రాజ్యాంగబద్ధంగా ఉద్యోగం చేయలేనప్పుడు ఉద్యోగాలకు రాజీనామా చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఒక కమిటీ ఏర్పాటు చేసి రాజ్యాంగానికి విరుద్ధంగా పనిచేసే అధికారులు వ్యవస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ అనుభవం ఉన్న మీకే ఈ అధికారులు చుక్కలు చూపించే పరిస్థితి అంటే సామాన్యులు పరిస్థితి ఆలోచించండి అన్నారు.ఇక్కడ ప్రభుత్వాలు మారుతున్న బానిస భావజాల వ్యవస్థలు అడ్డదారుల్లో పదవులు పొందొచ్చు అన్న ఆలోచనతో అధికారులు సామాన్యుడిని ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉంది కాబట్టి మీరు చొరవ తీసుకొని ఒక ఉన్నత స్థాయి కమిటీని ముఖ్యంగా విశ్రాంత జడ్జిలను విశ్రాంత అధికారులను పౌర సమాజాన్ని విశ్రాంత అధికారులను రాజకీయ పార్టీలను కలిపి ఒక కమిటీని నియమించి ఇలాంటి సంఘటనలు ఏవైనా మీకు తెలియకుండా రాష్ట్రంలో జరిగితే మీ దృష్టికి తీసుకువచ్చే వ్యవస్థను మీరు రూపొందించగలిగితే ఈ అధికారుల ఆలోచనలో మార్పు వచ్చి చట్టబద్ధమైన పాలనకు శ్రీకారం చుట్టిన వాళ్ళు అవుతారని తాము ఆశిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ప్రొఫెషనల్ ఫోరం సభ్యులు బొప్పన రాజశేఖర్ రావు,తోకల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో 22వ ర్యాంకు సాధించిన కెఎల్ యూనివర్సిటీ

- క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో కొనసాగుతున్న విద్యార్థుల ఘన విజయాలు

- 35 లక్షలు, 20 లక్షల రూపాయల వార్షిక జీతాల ప్యాకేజీలకు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర - విజయవాడ ఎడ్యుకేషన్ : దేశంలోని అత్యుత్తమ ప్రమాణాలు పాటించే విద్యా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్ లు రెండూ జాతీయ స్థాయిలో 22వ ర్యాంకు సాధించాయని, ఈ అద్భుత మైన విజయం సాధించడం గర్వకారణమని కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ పార్థ సారధి వర్మ హర్షం వ్యక్తం చేశారు. నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ ర్యాంకింగ్స్ 2024లో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకుగాను ఈ ర్యాంకును కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించిందని ఆయన చెప్పారు. యూనివర్సిటీ ప్లేస్‌మెంట్స్ డీన్ డాక్టర్ ఎన్ బి వి ప్రసాద్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఇటీవల జరిగిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ లో 35 లక్షల రూపాయల వార్షిక ప్యాకేజీతో నలుగురు పే పాల్ కంపెనీకి నలుగురు విద్యార్థులు, 20 లక్షల రూపాయల వార్షిక ప్యాకేజీతో మంది విద్యార్థులు జే పి మోర్గాన్ కంపెనీకి ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ ఛాన్సులర్ డాక్టర్ జి పార్థ సారధి వర్మ, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాలల చట్టాలపై అవగాహన ఉండాలి

విసలాంధ్ర-గన్నవరం : బాలల చట్టాల గురించి అవగాహన కల్గి వుండలి అని బాలల హక్కుల కమిటీ కోఆర్డినేటర్ మోనిషా శ్యామల అన్నారు. శుక్రవారం గన్నవరం బాలికొన్నత పాఠశాలలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలపై అత్యాచారం జరిగితే ఎన్ని రకు శిక్షలు ఉంటాయి శిక్ష కాలం గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ సిడిసి ఏసీడీసీపీ పద్మావతి, సూపర్ వేజర్ నగపద్మావతి యం ఈ ఓ గోవిందు, హెచ్ యం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ఫ్రైడే-డ్రై డే

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : వర్షాకాలంలో వర్షపు నీటి నిలువల వల్ల పెరిగే దోమల లార్వాను అరికట్టేందుకు కార్పొరేషన్ ప్రజలకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమమే ఫ్రైడే-డ్రై డే అని నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర అన్నారు. నగర పరిధిలోని 64 డివిజన్లలోనూ ప్రజలకు దోమల వల్ల కలుగు మలేరియా, చికెన్ గునియా, డెంగ్యూ జ్వరాల బారిన పడకుండా శుక్రవారం ఫ్రైడే- డ్రైడే కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని 64 డివిజన్లలో హెల్త్ సెక్రటరీలు ప్రతి ఇంటికి వెళ్లి నిలువ ఉన్న నీటి వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పడమే కాకుండా వాటి వల్ల కలిగే వ్యాధుల గురించి, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఆయా ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. మైకు ద్వారా ద్వారా ప్రతి శుక్రవారం ప్రతి ఇంటిలో నీటి నిలువ ఉండే అవకాశమున్న కొబ్బరి బోండాలు, రుబ్బు రోళ్లు, కూలర్లు, పూల కుండీలు, తొట్టెలు ప్రతి శుక్రవారం శుభ్రపర్చటం వల్ల దోమలు లార్వా పెట్టే అవకాశం ఉండదని, తద్వారా వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండ వచ్చని తెలిపారు. కాలువల్లో, వీధుల్లో డ్రోన్ ద్వారా ఎంఎల్ ఆయిల్స్ పిచికారీ చేసి దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్ అవార్డు విన్నర్

- పీడీలకు క్రీడల మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి అభినందనలు

విశాలాంధ్ర -విజయవాడ స్పోర్ట్స్: ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రతియేటా అందిస్తున్న స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్ (క్రీడా ప్రతిభ అవార్డు) ను అందుకుంది. రాష్ట్రస్థాయిలో కడప జిల్లా మొదటి అవార్డు పొందగా రెండవ అవార్డు ను ఎన్టీఆర్ జిల్లా నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అందుకుంది. అలాగే ఎన్టీఆర్ జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించింది. కాగా, విజయవాడలోని రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వజ్రాల భూపాల్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్ టీ విజయ వర్మ, టీ శ్రీలత, విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. గత ఏడాది స్కూల్ గేమ్స్ లో సాధించిన విజయాల వల్ల పాఠశాలకు 1008 పాయింట్లు వచ్చి నట్లు తెలిపారు. పాఠశాలకు చెందిన 11 మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనట్లు తెలిపారు. ఇందుకు హర్షం వ్యక్తం చేసిన మంత్రి విద్యార్థులు జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా కృషి చేయా లని పీడీలకు సూచించారు. నున్న జెడ్పీ హై స్కూల్ ప్రధానో పాధ్యాయులు వజ్రాల భూపాల్ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్లు టీ విజయ వర్మ, టి శ్రీలత పాఠశాలకు చెందిన జాతీయ క్రీడాకారులు పాల్గొన్నారు.

రాజ్యాంగ బద్ధంగా పాలకులు పరిపాలించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాజకీయ కక్షలకు అతీతంగా పాలకులు రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేయాలని గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ కోరారు. శుక్రవారం ఊర్మిళానగర్‌లోని గాంధీ ట్రస్ట్ కార్యాలయంలో ఆయన కళ్ళకు గంతలతో నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా గాంధీ నాగరాజన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీని గాడ్సే హత్య చేసిన జనవరి 30వ తేదీని జ్ఞాపకం చేస్తూ ప్రతినెలా 30వ తేదిన తాను కళ్ళకు గంతలతో నిరసన తెలియజేస్తూ వస్తున్నానని చెప్పారు. గాంధీజీ ఆశించిన సురాజ్యం దిశగా పాలకులు పరిపాలన చేయాలని కోరారు. నేటి పాలకులు ప్రతిపక్ష పార్టీలను ఇబ్బంది పెట్టేలా చూడడం సరికాదని, రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా ప్రజాస్వామ్యయుతంగా పరిపాలన చేయాలనీ చెప్పారు. అధికారాన్ని కక్ష సాధింపులకు వాడే విధానాన్ని ప్రభుత్వాలు విడనాడాలని గాంధీ నాగరాజన్ విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలను నిలదీయాలంటే ప్రశ్నించాలంటే అది ఒక్క వామపక్ష కమ్యూనిస్టులకే సాధ్యమన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఏ కొండూరు తదితర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉండటం ఆందోళనకరమని, కిడ్నీ వ్యాధి సమస్యలకు తగిన పరిష్కారం చూపించాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై ఇప్పటికే సిపిఎం, సిపిఐ పార్టీల తరఫున అనేక పోరాటాలు చేయటం పట్ల గాంధీ నాగరాజన్ అభినందించారు. వీధికొక్క గాంధీ తయారైతేనే గాని భారతదేశం మళ్ళీ ప్రజాస్వామ్య యుతంగా తయారు కాగలదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎన్.శివరంజని, బంగారు భారతి తదితరులు పాల్గొన్నారు.

నీటి నిల్వలు లేకుండా చూడాలి

విశాలాంధ్ర, తెనాలి : దోమలు ప్రజారోగ్యానికి ప్రథమ శత్రువులని, ప్రజలు తమ ఇంటిలోనూ పరిసర ప్రాంతాలలోనూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అన్నారు. మున్సిపల్ సమావేశ హాలులో శుక్రవారం మున్సిపల్ ఆరోగ్యశాఖ, మలేరియా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ మహిళలు ప్రత్యేక శ్రద్ధ వహించి నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటే తమ కుటుంబాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుకోవచ్చన్నారు. ఆరోగ్యాధికారి డా. కారుమూరు హెలెన్‌నిర్మల మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధికి కారకులైన లార్వాలను ప్రత్యక్షంగా చూపించి వాటి చర్యల గురించి వివరించారు. దోమల వలన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా, మెదడువాపు వంటి వ్యాధులు వస్తాయన్నారు. కార్యక్రమంలో అందె బాలచంద్రమౌళి, శానిటరి ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, దాసరి విజయకుమారి, ఆరె సౌజన్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, డ్వాక్రామహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆటల్లో ఫార్మశి విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా (జాతీయ క్రీడా దినోత్సవం) చేబ్రోలు హనుమయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ వారు నిర్వహించిన అంతర ఫార్మశి కళాశాలల ఆటల పోటీల్లో హిందూ ఫార్మశి కళాశాల విద్యార్థులు చక్కని ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం పేర్కొన్నారు. ఈ పోటీలకు 20 ఫార్మశి కళాశాలల నుంచి సుమారు 500 మంది పాల్గొన్నారని, వీరిలో తమ కళాశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు క్యారమ్స్ (మెన్),క్యారమ్స్ మిక్స్, అంత్యాక్షరిల్లో తమ కళాశాల విద్యార్థులు మొదటి స్థానం.. అలాగే చెస్, దంషరాడ్స్‌లో మూడవ స్థానం పొంది ఓవరాల్ ఛాంపియన్స్‌గా ఎంపికై ట్రోఫీ, నగదు బహుమతి గెలుసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం హిందూ ఫార్మశి కళాశాలలో అభినందన సభ జరిగింది. ప్రతిభ కనపరచిన విద్యార్థులను కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూధనరావు, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ ప్రత్యూష.ఎ, ఫిజికల్ డైరెక్టర్ లెఫ్టినెంట్ సీహెచ్.అజితబాబు, అధ్యాపకులు అభినందించారు.

ఉత్సాహంగా వనమహోత్సవం

విశాలాంధ్ర-పెదనంది పాడు: రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన వనమహోత్సవ కార్యక్రమాన్ని పెదనందిపాడు మండల వ్యాప్తంగా శుక్రవారం పండగ వాతావరణంలో ఉత్సాహంగా నిర్వహించారు. లయన్స్ మాంటిస్సోరి ఉన్నత పాఠశాల (సిబిఎస్ఇ) నందు పాఠశాల సెక్రటరీఅండ్‌కరస్పాండెంట్ ముద్దన నగరాజకుమారి, ప్రెసిడెంట్ అరవపల్లి కృష్ణమూర్తి విద్యార్థులతో కలిసి మొక్కల నాటి వాటి సంరక్షణ, ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పండుగలతో సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ : చక్రనాగ్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: భారతదేశంలో పండుగల రూపంలో ప్రజలలో ఆరోగ్యం, ఐకమత్యత, నాగరికత ఇమిడి ఉన్నాయని తద్వారా సంస్కృతి సాంప్రదాయాలు అనాదిగా పరిఢవిల్లుతున్నాయని ప్రజ్ఞ విద్యాసంస్థల కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ పేర్కొన్నారు. స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ విద్యా సంస్థల్లో శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా పాఠశాలలో రంగురంగుల సంప్రదాయ పట్టు పరికిణీలు, పావడాలు ధరించి విద్యార్థినిలు సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణ మాసం సందర్భంగా ప్రతి ఇంట్లో నిష్ఠగా వరలక్ష్మి వ్రతాన్ని తప్పనిసరిగా కుటుంబ సమేతంగా జరుపుకుంటూ ధనలక్ష్మి కటాక్ష సిద్ధిని పొందుతారని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయినీలు, తదితరులు పాల్గొన్నారు.

రక్షణ కవచంగా పార్టీ ఫిరాయింపులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గతంలో భూకబ్జాలు, ఇసుక, మట్టి, మైనింగ్ దోపిడీలతో అరాచక పాలన చేసి ప్రత్యర్థులను విపరీతంగా వేధించిన కొందరు రాజకీయ నేతలకు ఆత్మరక్షణ కోసం రక్షణ కవచాలుగా పార్టీ ఫిరాయింపులు ఉపయోగపడతాయని, అధికార పార్టీల వైపు పయనించడానికి సిద్ధమవుతున్నారని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. అధికార పార్టీలు ఈ పరిస్థితులను గమనించి నిజాయితీపరులైన, జనం కోసం కష్టపడిన వారిని మాత్రమే పార్టీలోకి తీసుకోవాలని కోరారు. ఓటర్లు తిరస్కరించిన వారిని..అనేక తప్పులు చేసిన వారిని అధికార పార్టీలోకి ఆహ్వానిస్తే ప్రజాస్వామ్య ప్రక్రియను..ఓటర్ల తీర్పును అపహాస్యం చేసినట్లవుతుందన్నారు. ఎన్నో దుర్మార్గాలను చేసిన వారిని ప్రజలు తిరస్కరిస్తే దొడ్డి దారిన మరళా ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వాములై వారు చేసిన తప్పులకు రక్షణ కవచాలుగా ఫిరాయింపులను ఉపయోగించుకుంటారని, ఇలాంటి అవకాశం కల్పించరాదని ఆయన హెచ్చరించారు. ఎర్రచందనం స్మగ్లర్లు, మైనింగ్ మాఫియా, ఆర్థికసామ్రాజ్యాలను సృష్టించిన వారు ఎదుర్కొనబోయే శిక్షల నుంచి రక్షించుకోవడం కోసం మరళా భవిష్యత్తులో మరిన్ని ఘోరాలు చేయడానికి మార్గాలు వెతుక్కుంటున్నారని ఆరోపించారు.

నాటిన ప్రతి మొక్క సంరక్షించాలి: జేసీ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడం ద్వారా పచ్చదనాన్ని గణనీయంగా పెంపొందించవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరు నగర పరిధిలోని పేరేచర్ల నగరవనంలో నిర్వహించిన 'వన మహోత్సవం' కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌తో కలిసి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో విద్యార్థులు, అధికారులతో వన మహోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి నిర్వహించిన కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ స్కూళ్ళు ప్రభుత్వ కార్యాలయాలు పారిశ్రామికవాడలు హాస్టళ్ళు, ప్రభుత్వ ఆసుపత్రుల పరిసరాల్లో రోడ్ల ఇరుప్రక్కల ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటాల్సి వుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని, ఫారెస్ట్ గ్రీన్ కవర్‌ను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ మహబూబ్ బాషా, డీడీ సోషల్ వెల్ఫేర్ మధుసూధన రావు, జిల్లా ఉద్యాన అధికారి రవీంద్ర, డిఈఓ శైలజ, డిపిఓ కె.శ్రీదేవి, జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్తేరు రైల్వే డివిజన్ రద్దుపై చంద్రబాబు స్పందించాలి: జేడీఎఫ్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ యువత, నిరుద్యోగుల భవిష్యత్‌కు తీవ్ర నష్టం కలుగజేసే విధంగా వాల్తేరు రైల్వే డివిజన్ రద్దుపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తక్షణమే స్పందించాలని జై ఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం (జేడీఎఫ్) ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్, కార్యదర్శి అవధానుల హరి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాల్తేరు రైల్వే డివిజన్ రద్దే చేసి విశాఖ రైల్వే జోన్ ప్రకటించడం ఆంధ్రప్రదేశ్ రీ-ఆర్గనైజేషన్ చట్టం-2014 స్ఫూర్తికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తంచేశారు. వాల్తేరు రైల్వే డివిజన్ రద్దు చేసి విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు తగదని, జేడీఎఫ్ గత 10 సంవత్సరాలుగా హెచ్చరిస్తోందన్నారు. విభజన హామీల సాధనకు వకాల్తా పుచ్చుకున్న మేధావుల సంఘం నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు ఈ దుస్థితి దాపురించిందని దుయ్యబట్టారు. ఏటా రూ.10వేల కోట్లు ఆదాయం వచ్చే వాల్తేరు డివిజన్‌ను తరలించే కుట్రకు కారణమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంతో ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న వాల్తేరు డివిజన్‌ను రాయగడకు తరలించే విధంగా ఒడిశా బీజేపీ, ఆంధ్రప్రదేశ్ కూటమి సంయుక్తంగా ఆంధ్ర రాష్ట్ర యువత భవిష్యత్‌కు ద్రోహం చేయటాన్ని రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు నిరసించాలని వారు పిలుపునిచ్చారు.

వీటీజేఎంలో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-మంగళగిరి : స్థానిక వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలలో 48వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సభ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గొడవర్తి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల మాజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ గోలి రామ్మోహన్ రావు ప్రసంగిస్తూ మొట్టమొదట ఈ కళాశాలలో బీఏ, బీకాం ఎయిడెడ్ కోర్సులు మాత్రమే ప్రారంభించబడినవని, ఆ తదనానంతరం బీఎస్సీ, బీకామ్ కంప్యూటర్స్ కోర్సులు ప్రారంభించారని తెలియజేశారు. ఎన్నో వ్యయ ప్రయాసలు కూర్చి అప్పటినుంచి ఇప్పటివరకు ఈ కళాశాలను నడిపించారని, మంగళగిరి పట్టణంలోనే నియోజకవర్గస్థాయిలో మొట్టమొదటి డిగ్రీ కళాశాల వీటీజేఎం డిగ్రీ కళాశాల అని తెలియజేశారు. అంతేకాకుండా ఆ క్రమశిక్షణ కలిగిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలను అందిస్తున్న కళాశాల మంగళగిరిలో వీటీజేఎం డిగ్రీ కళాశాల అని వారు తెలియజేశారు. సీకే జూనియర్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జె.పాండురంగారావు ప్రసంగిస్తూ పేద విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందిస్తూ ఎంతో మంది పౌరులు మా కళాశాలలో చదువుకున్న వారు వివిధ స్థాయిలలో ఉండటం మా సంస్థకి మాకు చాలా గర్వంగా ఉందని తెలియజేశారు. పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంజి చిరంజీవి మాట్లాడుతూ అతి తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్న ఏకైక విద్యా సంస్థ వీటీజేఎం అని అన్నారు. తాను కూడా ఈ కళాశాల పూర్వ విద్యార్థి కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కళాశాల వ్యవస్థాపక వారసులు, ప్రస్తుత కళాశాల కరస్పాండెంట్, ప్రెసిడెంట్ వెనిగళ్ళ వెంకట తాతారావు, ఇసునూరి చంద్ర మోహన్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొల్లి నాగేశ్వరరావు, కళాశాల డీన్ దామర్ల నరసింహం, కమిటీ మెంబర్ నరసింహమూర్తి, పూర్వ ప్రిన్సిపల్స్ అందే రామ్మోహనావు, జీబీ ఫ్రాంక్లిన్, నిర్మల కుమారి, కామర్స్ అధ్యాపకులు ఏటీ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

చెట్ల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలి : ఆళ్ళ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: చెట్ల పెంపకాన్ని ప్రజలందరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీనివా సరావుతోటలోని అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ చెట్లను, అడవులను విచక్షణారహితంగా, బాధ్యతారాహిత్యంగా నరకటం వల్లే పర్యావరణంలో ప్రమాదకర మార్పులు చోటు చేసుకుంటున్నాయని, చెట్లు నరకటాన్ని నేరంగా, పాపంగా పరిగణించాలని పరిస్థితులు ఇలాగే కొనసాగితే భవిష్యత్ తరాలవారికి అనారోగ్య సమాజాన్ని అందించిన పాపం మనకు తగులుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బందారు రవీంద్ర, సోమి ఉదయ్ కుమార్, రామిశెట్టి ధరణి, చింతకాయల వెంకట సాయి, వడ్డె సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడండి

విశాలాంధ్ర-తాడికొండ పర్యావరణాన్ని కాపాడవలసిన ఆవశ్యకత మనందరిపై ఉందని గురు కుల పాఠశాలల డీసీఓ కె.పద్మజ కోరారు. పచ్చదనం... పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అడ్డరోడ్డు సమీపంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మొక్కలను నాటారు. మొక్కలు దాని ప్రాధాన్యత గురించి వివరిం చారు. ప్రిన్సిపాల్ మరియదాసు, వైస్ ప్రిన్సిపాల్ శేఖర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పల్లపు ప్రాంతాలు జలమయం

విశాలాంధ్ర-తాడికొండ : శుక్రవారం వేకువజాము నుంచి ఎడతెరపి లేకుండా వర్షం పడింది. పల్లపు ప్రాంతాలు జలమయంగా మారాయి. పల్లపు పొలాల్లోకి నీరు చేరింది. రహదారులు బురదమయంగా మారాయి. వరి, పత్తి, జూటు, మిరప పంటలకు వర్షం ఎంతో మేలు చేసింది. వర్షం రాకతో బలం కట్టలను పెట్టుకునేందుకు రైతులు సిద్ధపడుతున్నారు.

CHANGE OF NAME

I, **SWEETY SOLANKI** (Old Name), W/o. **ALOK JAIN**, Resident of Door No.6-3-73/1, 3/2 Lane, Arundelpet, Guntur, Guntur District - 522002, Andhra Pradesh. I have changed my name as **SWEETY DEVI** (New Name) W/o. **ALOK JAIN**. Hereafter my name is known as **SWEETY DEVI** (New Name) W/o. **ALOK JAIN**.

లింక్ డాక్యుమెంట్స్ పోయినవి

నేను కొనుగోలు చేసిన డాక్యుమెంట్ యొక్క లింక్ డాక్యుమెంట్ వినుకొండ సబ్ రిజిస్టర్ గారి ఆఫీసులో ది.06-02-2003న డాక్యుమెంట్ నెం.181/2003గా రిజిస్టర్ పొందియున్నాను. సదరు లింక్ డాక్యుమెంట్ ది.20-08-2024న తీసుకొని శావల్యాపురం గ్రామములోని మా ఇంటినుండి శావల్యాపురం బస్‌స్టాండ్‌నకు వెళ్ళు చుండగ కవరులోని డాక్యుమెంట్స్ ఎక్కడనో జారిపడిపోయి కనిపించియుండలేదు. నేను చుట్టుపక్కల మరియు నేను వచ్చిన మార్గమధ్యములో వెతుగగా ఎక్కడా కనిపించలేదు. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు.

గట్టుపల్లి వెంకట సత్యనారాయణ,
తండ్రి జి.వెంకట కోటయ్య,
శావల్యాపురం గ్రామం & మండలం, పల్నాడు జిల్లా.

అంగన్వాడీల అభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తెలుగు దేశం ప్రభుత్వంతోనే అంగన్వాడీల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని రాష్ట్ర తెలుగునాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ సభ్యులు కొల్లి లక్ష్మి నరసమ్మ, గద్దం అనంత లక్ష్మి అన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలకు టీఎన్ఏటీయూ యూనియన్ ద్వారా రూ.4200లుగా ఉన్న జీతాన్ని రూ.10500ల వరకు పెంచారన్నారు. జగన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కన్నా అదనంగా రూ.1000 ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక అంగన్వాడీల సమస్యలను గాలికొదిలేశారన్నారు. అంగన్వాడీలు తమ సమస్యలపై శాంతియుతంగా చేస్తున్నటువంటి సమ్మెను నిర్వీర్యం చేసి ఎస్మా చట్టాన్ని ప్రయోగించిన జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. అంగన్వాడీలకు నిలిపివేసిన సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా టీఎన్ఏటీయూ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల గంగాధర్, కోడలి హేమలత, షేక్ మరియంబి, బందారు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

పాషావలి సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-మాచర్ల: పట్టణంలో అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు షేక్ పాషావలి పేదలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎంఈఓ అల్లి సురేష్ అన్నారు. స్థానిక జెండా చెట్టు ప్రాంతంలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో శుక్రవారం పాషావలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పరీక్షా ప్యాడ్స్, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంఈఓ మాట్లాడుతూ నోట్ బుక్స్ పరీక్ష పాడ్స్ విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఎంతో ఉపయోగపడతాయన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి అబ్దుల్ కలాం ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన కోరారు. అనంతరం మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ అబ్దుల్ జలీల్, టిడిపి, ఎంఎస్ఎస్ నాయకులు మధార్ సాహెబ్, పఠాన్ బాబు ఖాన్, షేక్ మస్తాన్వలి మాట్లా డుతూ ఉర్దూ పాఠశాల అభివృద్ధికి తమ తోడ్పాటు ఉంటుందన్నారు. అబ్దుల్ కలాం సేవా సమితి ఆధ్వర్యంలో దివ్యాంగులు, పేద విద్యార్థులకు మరిన్ని సేవలు అందించేందుకు పట్టణవాసులు ముందుకు రావాలని వారు కోరారు. కార్యక్రమంలో అంజిబాబు శంకర్,అబ్దుల్ కలాం యూత్ నాయకులు బషీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారాందోళనల్లో ప్రజలు భాగస్వాములు కావాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అధిక ధరలను నియంత్రించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి 6వ తేది వరకు జరిగే ప్రచారాందోళన కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. స్థానిక 46వ డివిజన్ వెంకటేశ్వరాపుపేట సీపీఐ శాఖ సమావేశం మురికిపూడి భాస్కరరావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కోట మాల్యాద్రి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారం చేపట్టిన నాటి నుంచి నిత్యావసర సరుకుల ధరలు నింగినంటాయని, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు అడ్డు అదుపు లేకుండా పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలతో సామాన్యుడి నడ్డివిరుగుతోందని, మూడు పూటల తిండి తినలేని స్థితిలో ఉన్నాడని అన్నారు. వంద రోజులలో ధరలను నియంత్రిస్తామని గద్దెనెక్కిన మోదీ ఆ హామీని నిలబెట్టుకోలేకపోయాడని విమర్శించారు. ఈ నేపథ్యంలో అధిక ధరలను నియంత్రించాలని డిమాండ్ చూస్తూ సీపీఐ ప్రచారాందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చిందని, 1 నుంచి 5వ తేది వరకు నగరంలోని ఆయా డివిజన్లలో ప్రచారాందోళన కార్యక్రమాలు, 6వ తేదిన గుంటూరు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆయా కార్యక్రమాలలో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తొలుత శాఖ కార్యదర్శి పల్లె ఏసురత్నం కార్యకలాపాలను వివరించారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, డీహెచ్‌పీఎస్ నగర కార్యదర్శి దండి బుజ్జి, డేవిడ్, ఏసు, విజయ, ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్ల బాలుడిని కాపాడిన జీజీహెచ్

నిమిషాల వ్యవధిలో గుండుసూదిని తీసిన గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆడుకుంటూ గుండు సూదిని మింగిన అయిదేళ్ల బాలుడి కడుపులో నుంచి నిమిషాల వ్యవధిలో బయటకు తీసి రక్షించిన గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రి గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్యులు. నగరంలోని సంగడిగుంట ప్రాంతానికి చెందిన ఐదేళ్ల షేక్ సోహెల్ ఇంటి బయట ఆడుకుంటు శుక్రవారం ఉదయం సూదిని మింగాడు. ఆ సూది అన్నవాహికలో ఇరుక్కుపోవడంతో తల్లితండ్రులు భయంతో చికిత్స నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తీసుకొచ్చారు. అత్యవసర విభాగానికి వచ్చిన పేషెంట్‌ను వెంటనే అక్కడి వైద్యులు గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులకు సమాచారం అందించారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ సహాయ ఆచార్యులు డాక్టర్ షేక్ నాగూర్ బాషా, పీజీ వైద్యులు అనిల్ కుమార్ వివిధ పరీక్షలు చేసి ఎండోస్కోపీ ద్వారా నిమిషాల వ్యవధిలో గుండు సూదిని తొలగించి బాలుడిని కాపాడారు. ఏ మాత్రం ఆలస్యం చేసిన పేగుల్లో రంధ్రాలు పడి పేషంట్ ప్రాణానికే ప్రమాదం ఉండేది. ఎంతో జాగ్రత్తగా గుండు సూదిని బయటకు తీసి పేషంట్‌ను కాపాడారని ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ సుధీర్ బాబు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కృషి వల్ల పేదలకు వైద్యం అందిస్తున్నామని డాక్టర్ నాగూర్ బాషా అన్నారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్య నిపుణులు డాక్టర్ నాగూరు బాషా, వారి బృందానికి ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ అభినందనలు తెలిపారు. వైద్యం చేసిన డాక్టర్లను పేషంట్ తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర-రెంటచింతల: భూసార పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ డీడీఏ ఎం.శివకుమారి అన్నదాతలను కోరారు. రెంటచింతల, మిట్టగుడిపాడులలో జరిగిన రైతు శిక్షణా శిబిరంలో పాల్గొన్నారు. భూసార పరీక్షల కార్డు ఆధారంగా నిర్ణయించిన మోతాదులో ఎరువులు వాడాలి. ఎరువు వాడకం తగ్గించి జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, జనుము, జీలుగ, పిల్లిపెసర వాడటంతో భూసారం పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్క రైతన్న ఈ-పంట నమోదు చేయించుకోవాలని మాచర్ల ఏడీఏ జగదీశ్వర రెడ్డి కోరారు. శిక్షణా సదస్సులో ఏఓలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోపూజ మహోత్సవం

విశాలాంధ్ర-రెంటచింతల: రెంటచింతల గోశాలలో శ్రావణ శుక్రవారం సందర్భంగా గోపూజ మహోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివునికి అభిషేకాలు చేశారు. రామకృష్ణ గురుకులం పాఠశాల చిన్నారులు పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాశిరెడ్డి, రాముడు, సైదులు, నాళం బాబు, సత్యం సైదయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రంగస్థల కళలకు సాంబశివరావు సేవలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: తెలుగు నాటకం, రంగ స్థల కళలకు డాక్టర్ కందిమల్ల సాంబశివరావు సేవలు వెలకట్టలేనివి, అనితర సాధ్యమైనవని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. తెలుగుభాష పరిరక్షణకు సామాజిక చైతన్యాన్ని జోడించిన విశేష ప్రతిభాశాలి కందిమల్ల అని ప్రశంసల జల్లు కురిపించారు. తెలుగుభాషా వికాసానికి చేసిన కృషికి గాను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చేతుల మీదుగా తెలుగుభాషా పురస్కారం అందుకున్న కందిమల్ల సాంబశివరావును ఎమ్మెల్యే పుల్లారావు శుక్రవారం ఘనంగా సన్మానించారు.

గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర-శావల్యాపురం : వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కంచి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి, రికార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలకు సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించిందని, ఒకటి రెండు రోజుల్లో మండప నిర్వాహకులు యాప్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. యాప్‌లో నమోదు చేసిన వెంటనే స్థానిక పోలీసు అధికారులు లాగిన్ నుంచి అనుమతి ఇస్తారని లేకపోతే సిబ్బంది గ్రామాలకు వెళ్లి పూర్తి వివరాలు నమోదు చేసుకుని రావాల్సిన పరిస్థితి ఉంటుందని, యాప్ వలన ఇటువంటి సమస్య ఉండదన్నారు. మరీ ముఖ్యంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఎంతటి వారైన ఉపేక్షించేది లేదన్నారు. అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా సమస్యాత్మక గ్రామాల్లో చవితి వేడుకలకు సంబంధించి గ్రామాలకు చెందిన ఇరు వర్గాలకు చెందిన ముఖ్య నాయకులతో ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేసి అనుమతులు ఇవ్వాలని స్థానిక ఎస్సై లేళ్ల లోకేశ్వరరావుని ఆదేశించారు. ఆయన వెంట ఎస్బీ సీఐ బి.సురేష్, వినుకొండ పట్టణ సీఐ శోబన్ బాబు, ఎస్సై లోకేశ్వరరావు, సిబ్బంది సలామ్, ప్రదీప్, ఇమ్రాన్, శ్రీకాంత్, రత్నం తదితరులు ఉన్నారు.

10 వేల మొక్కలు నాటేందుకు కార్యాచరణ సిద్ధం: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనం పెంపుకు చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 10 వేల మొక్కలను నాటడానికి కార్యాచరణ సిద్ధం చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వన మహోత్సవంలో భాగంగా నగరంలో మొక్కలు నాటడానికి పేరేచర్లలోని అటవీ శాఖ నుంచి 10 వేల మొక్కలను తీసుకున్నామని, రోడ్ మార్జిన్లలో నాటడానికి వీలుగా 5 అడుగుల పైన ఉన్న 1000 మొక్కలను కడియం నర్సరీ నుంచి తెప్పించామని తెలి పారు. ప్రధానంగా కాలనీల అంతర్గత రహదారులు, చెరువు కట్టలు, వాకింగ్ ట్రాక్‌లు, కాలనీల్లోని ఖాళీ స్థలా లు, పార్క్‌ల్లో మొక్కలను నాటేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగర ప్రజలు కూడా వన మహోత్సవంలో పాల్గొని ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, వాటిని పరిరక్షించాలని, అప్పుడే పచ్చదనంతో నిండిన ఆరోగ్యకర నగరం సాధ్యమవుతుందని అన్నారు.

రాజధాని ప్రాంతంలో ఇసుక సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలంకు చెందిన తాళ్లాయపాలెం, లింగాయపాలెం, ఇసుక స్టాక్ పాయింట్ల నుంచి ఇసుక సరఫరా ప్రక్రియను అధికారులు నిలిపివేశారు. వర్షాల కారణంగా ఇసుక సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఆర్డీఓ గంగరాజు తెలిపారు. శుక్రవారం ఆర్డీవో తుళ్లూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద మాట్లాడారు. వర్షాలు కురుస్తుండడం, కృష్ణా నదికి నీటి ప్రవాహం పెరగడం, నదిలో ఇసుక స్టాక్ పాయింట్ వద్దకు వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండడంతో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇసుక సరఫరాను నిలిపివేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నుంచి ఇసుక స్లాట్ బుకింగ్ ప్రక్రియను ఆపివేశామని చెప్పారు. ఇసుక స్టాక్ పాయింట్ వద్ద ఉన్న తమ వాహనాలను వెంటనే వెనక్కి తీసుకువెళ్లాలని సూచించారు.

ఇసుక స్లాట్ బుకింగ్‌లో వ్యత్యాసాలెందుకు..?

తాళ్లాయపాలెం, లింగాయపాలెం, ఇసుక స్టాక్ పాయింట్‌ల నుంచి ఇసుకను పొందేందుకు ఏర్పాటు చేసిన ఇసుక స్లాట్ బుకింగ్‌లో నిర్దేశించిన దానికన్నా ఎక్కువగా ఇసుక కూపన్లు ఎందుకిచ్చారని..? ఆర్డీవో గంగరాజు తహశీల్దార్ సుజాతను ప్రశ్నించారు. శుక్రవారం సాయంత్రంలోగా తనకు పూర్తి వివరాలు అందజేయాలని ఆదేశించారు.

మదర్సాలో మొక్కలు నాటిన వక్ఫ్ సర్వే కమిషనర్

విశాలాంధ్ర-తాడేపల్లి : నులకపేటలోని మదర్సాలో వన మహోత్సవం కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వక్ఫ్ సర్వే కమిషనర్ షరీన్ బేగం ముఖ్యఅతిథులుగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ప్రకృతిని కాపాడే సామాజిక బాధ్యత తీసుకోవాలని అన్నారు. మదర్సాలలో చెట్టులు నాటడం ద్వారా మంచి వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటే విద్యార్థులకు మంచి ఆలోచనలు వస్తాయని అన్నారు. మొక్కల పెంపకం అనేది ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం అయ్యేది కాదని ప్రతిఒక్కరూ తమకు అనువైన ప్రదేశాల్లో మొక్కలను నాటి, వాటి పెరుగుదలకు తగిన బాధ్యత తీసుకోవాలని అన్నారు. రాష్ట్రాన్ని పచ్చదనంతో నింపుదామని ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి మొక్కలు నాటాలని సమాజం అంతా పచ్చదనంతో కళకళలాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ సర్వే కమిషన్ అధికారులు, మదర్సా నిర్వాహకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు

విశాలాంధ్ర-వినుకొండ: శుక్రవారం వినుకొండలో కురిసిన వర్షానికి పట్టణ శివారు కాలనీలు లోతట్టు ప్రాంతాలకు నీరు రావడంతో హుటాహుటిన మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, సిబ్బందితో ఆయా ప్రాంతాలకు చేరుకుని గృహాలలోకి వర్షపు నీరు వెళ్లకుండా చర్యలు చేపట్టారు. వర్షం నీరు వెళ్లేందుకు అడ్డుగా ఉన్న చెత్తాచెదారాన్ని మురుగును తొలగింపచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు పడితే లోతట్టు ప్రాంతాలు ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాశ్వత పరిష్కార దిశగా వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు తగు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు..

సీఐ రవీంద్రబాబు బాధ్యతలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం : మండల నూతన సీఐగా బి.రవీంద్ర బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రైటర్ దేవదాసు ఆధ్వర్యంలో సిబ్బంది కలిసి బొకేలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విజయవాడ ఏసీబీలో సీఐగా పనిచేస్తున్న రవీంద్రబాబు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఫిరంగిపురం మండలానికి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు సీఐగా పనిచేసిన వీరేంద్ర బాబు గుంటూరు రేంజ్ వీఆర్‌కు బదిలీపై వెళ్లి నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సీఐగా మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను నెలకొల్పేందుకు నిత్యం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సంసిద్ స్కూల్‌లో తెలుగు భాష, క్రీడా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- శావల్యాపురం: మండలంలోని సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవ వేడుక లను రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి, ధ్యాన్ చంద్ చిత్ర పటాలకు పూల మాల వేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ సురేష్ మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదనం తెలుగు ప్రాశస్త్యం గురించి, గిడుగు వెంకట రామమూర్తి తెలుగు సాహిత్యానికి చేసిన సేవల గురించి, తెలుగును కాపాడుకోవాల్సిన అవసరం గురించి అలాగే భారత హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ భారత హాకీకి చేసిన సేవలు, ఆయన ఒలంపిక్స్ హాకీలో పోరాట పటిమ గురించి వివరించారు. ఈకార్యక్రమంలో మేనేజర్ బాబు, పాఠశాల కోఆర్డినేటర్లు నజ్మా, సంతోషి పాల్గొన్నారు.

రామాపురాన్ని సందర్శించిన తహశీల్దార్

విశాలాంధ్ర-దాచేపల్లి: నాగార్జున సాగర్ డ్యాం నుంచి అన్ని గేట్లు ఎత్తేయడంతో

కృష్ణా నది ఉరకలేస్తోంది. దాంతో తహశీల్దార్ కుటుంబరావు శుక్రవారం పొందుగల, రామాపురం గ్రామాలను సందర్శించి అక్కడి కృష్ణా నదిలో నీటి ఉధృతిని పరిశీలించారు. బెస్తవారిని అప్రమత్తంగా ఉండాలని కోరారు. చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు. ఆయనతో పాటు నేతలు, రెవెన్యూ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

మండలాభివృద్ధికి కలిసి పనిచేద్దాం: ఎంపీపీ

విశాలాంధ్ర-దుగ్గి : మండలాభివృద్ధికీ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ యేచూరి సునీత పిలుపునిచ్చారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇటీవల జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశ అజెండాలోని పలు అంశాలను శుక్రవారం ఆమె విశాలాంధ్రతో పంచుకున్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సహకారంతో మండల అభివృద్ధికి అడుగులు వేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే చొరవతో ఇటీవల మండలానికి మంజూరైన రూ.1.75 కోట్లతో పాటు ఐటీడీఏ నుంచి రూ.60 లక్షలు, గతంలో ఉన్న ఉపాధి హామీ పథకం నిధులు రూ.60 లక్షలు వెరసి మొత్తం రూ.2.95 కోట్లు అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ రాగానే... ఆ నిధులతో మండలంలోని సీసీ రోడ్లు, డ్రైన్స్ పనులు చేపట్టడం జరుగుతుందని వివరించారు. మండలానికి 25 మినీ గోకులం షెడ్లు మంజూరయ్యాయని, మరో 25 షెడ్లు మంజూరు చేయాలని డ్వామా పీడీను కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అదేవిధంగా సీపీడబ్ల్యూఎస్ స్కీమ్ ద్వారా త్వరలో గ్రామాలకు తాగునీరు అందించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. మండలంలో రహదారుల వెంబడి ఎన్నో ఏళ్ళుగా ఉన్న వృక్షాలను నరికివేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సిఫార్సు చేస్తూ సమావేశంలో తీర్మానం చేసినట్లు తెలిపారు. పార్టీలతో సంబంధం లేకుండా తన పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని, విభేదాలు లేకుండా మండలాన్ని అభివృద్ధి చేసుకోవడమే తమ లక్ష్యమని ఆమె చెప్పారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-దుగ్గి : మండల పరిధిలోని ముటుకూరు గ్రామ ఎస్సీ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నాగరాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి సీజనల్ వ్యాధులపై కాలనీవాసులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ఈ మూడు నెలల కాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ప్రస్తుతం గ్రామాలలో దోమ కాటు వల్ల ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని, ప్రధానంగా మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, మెదడువాపు వ్యాధులకు గురవుతున్నారని చెప్పారు. అలాగే కలుషిత ఆహారం, నీరు తాగడం వల్ల టైఫాయిడ్ జ్వరాల బారిన పడుతున్నారని, వీటి విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి పరిశుభ్రత పాటిస్తూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ రాత్రివేళలో దోమ కాటుకు గురికాకుండా నిండుగా బట్టలు ధరిస్తూ, కాచి చల్లార్చిన నీటిని తాగుతూ దోమతెరలు వాడుతూ, పరిశుభ్రత పాటిస్తే ఈ వ్యాధుల బారి నుంచి బయటపడవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, ముటుకూరు జడ్పీ హైస్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ కుక్కమూడి మరియదాసు, ముటుకూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ మాచర్ల రవీంద్రబాబు, ముటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మేల్ సూపర్‌వైజర్ ఎం.వెంకటేశ్వర్లు, పీమేల్ సూపర్‌వైజర్ సిహెచ్ సామ్రాజ్యం, ఏఎన్ఎం అన్నమ్మ, పద్మ, ఆశ వర్కర్లు బంకా నాగమణి, మాచర్ల మరియమ్మ, మాచర్ల వెంకమ్మ సైదమ్మ, లక్ష్మి, స్కూల్ హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎంజీ పాఠశాలకు రాష్ట్ర స్థాయి క్రీడా ప్రతిభా పురస్కారం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 2023-24 విద్యా సంవత్సరంలో పాఠశాల క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన ఏఎంజి విద్యార్థులకు క్రీడా ప్రతిభా పురస్కారాలు దక్కాయి. 963 పాయింట్లు సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం, పల్నాడు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఏఎంజి పాఠశాలలో జరిగిన అభినందన సభకు ముఖ్య అతిథిగా ఏఎంజి ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి పాల్గొని క్రీడాకారులను అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో వరుసగా మూడుసార్లు అవార్డును కైవసం చేసుకోవడం ఆనందించదగ్గ విషయమని కొనియాడారు. రాష్ట్రస్థాయిలో స్పోర్ట్స్ ఎక్సెలెన్స్ అవార్డు కైవసం చేసుకున్నందుకు గాను పల్నాడు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంగం అధ్యక్షులు ఖాదర్ మస్తాన్, చిలకలూరిపేట వ్యాయామ ఉపాధ్యాయ సంఘ ప్రెసిడెంట్ కాసిం బుడే, కార్యదర్శి పిలిఫ్ రాజు, సంఘ సభ్యులు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు వేణు, ఇస్మాయిల్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, అమీర్ సివిఎస్ రాజు, గురునాథ్, డైరెక్టర్ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం కే కృపాదానం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులను, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, రాజేష్‌లను అభినందించారు.

ప్రతీ శుక్రవారం డ్రైడే పాటించాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సిహెచ్ఓ సిహెచ్ సరిత అన్నారు. మండలంలోని పమిడిపాడు గ్రామంలో ఆరోగ్య సిబ్బందితో కలిసి గ్రామాలలో ఇంటింటికి తిరిగి పరిసరాలు పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. నీటి కుంటలు పూల కుండీలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. పనికిరాని టైర్లు, బకెట్లు, ఖాళీ కొబ్బరి బొండాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని లేనిచో నీరు రోజుల తరబడి నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందుతాయని తెలిపారు. నీరు నిల్వ ఉన్నచోట లార్వా వృద్ధి చెందకుండా బ్లీచింగ్, ఎబెట్లు స్ప్రే చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాధా, ఆశా కార్యకర్త సంతోషం తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు

విశాలాంధ్ర-దాచేపల్లి: నగర పంచాయతీ సహా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు జ్వరాలతో అల్లాడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. దీనిలో భాగంగానే శుక్రవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో భట్రుపాలెం, కాట్రపాడు, తక్కెళ్ళపాడు, నారాయణపురం, దాచేపల్లి కూడలి ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. జ్వరం, దగ్గు, జలుబుతో వచ్చిన వారికి మందులు ఇచ్చారు. రక్త నమూనాలను సేకరించారు. కాల్వల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు. వైద్యులు అమూల్య, సహిన్ సుల్తానా, మధు, పర్యవేక్షకులు లక్ష్మయ్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

జీవామృతం తయారీ

విశాలాంధ్ర-దాచేపల్లి: కేసానపల్లి లోని డ్వాక్రా సంఘాలకు చెందిన మహిళలు శుక్రవారం ద్రవ జీవామృతాన్ని తయారు చేశారు. పొలాల్లో పత్తి, మిర్చి తదితర పంటలపై ఆశించే చీడ పీడల నివారణకు పిచికారి చేసే పురుగు మందుల స్థానంలో ఈ జీవామృతాన్ని పిచికారి చేస్తారు. పెట్టుబడులు తగ్గించడానికి ప్రతి రెండు వారాలకు ఒకసారి పిచికారి చేసి పురుగును అరికడతారు. ఈ శిక్షణలో ట్రైనర్ బాజీబాబు, యూనిట్ ఇన్చార్జి కొత్తపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్దుబాటుతో అసంబద్ధాలను సరి చేయాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఉపాధ్యాయుల సర్దుబాటులో అసంబద్ధాలను సరి చేయాలనీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేస్తోందని ఎస్టీయూ రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న స్కూల్స్‌కి విద్యార్థులు లేని స్కూల్స్ నుండి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడానికి ఆప్షన్ నమోదు, ఆప్షన్ సర్దుబాటు వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని ప్రతి సంవత్సరం జరిగే ప్రక్రియను జటిలం చేశారని అన్నారు. పల్నాడు జిల్లాలో సర్దుబాటు జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్, మేనేజ్ మెంట్ వారిగానే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని సూచించారు. జీవో నెంబర్ 84లో కూడ సూచించారని తెలిపారు. మున్సిపల్ పాఠశాలలో వెంటనే ప్రమోషన్స్ కోసం షెడ్యూల్ ప్రకటించి ప్రమోషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే సర్దుబాటు చేయాలనీ, మునిసిపాలిటీలలో కూడా సర్దుబాటు జరగాలంటే ప్రస్తుతం మునిసిపాలిటీలలో ఉన్న మెరిట్ సీనియారిటీ జాబితాల స్థానంలో, మెరిట్ కం రోస్టర్ సీనియారిటీ జాబితాలను సిద్ధం చేసి, ఆ తర్వాత మాత్రమే సర్దుబాటు చేయాలనీ కోరారు. మున్సిపాలిటీలలో కూడా సర్దుబాటు తప్పనిసరి అయితే, జీవో నెంబర్ 53 ప్రకారం మాత్రమే సర్దుబాటు చేయాలనీ కోరారు. సీనియర్స్ విల్లింగ్ ఇస్తే తప్పక ఆమోదించాలని డిమాండ్ చేశారు. మండల ఉపాధ్యాయులను మున్సిపాలిటీలో మున్సిపల్ ఉపాధ్యాయులను మండలంలో సర్దుబాటు చేయడాన్ని ఎస్టీయూ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది అన్నారు. జీవో 84వల్ల ఉపయోగం లేనప్పుడు ఆ జీవో రద్దు చేసి, మున్సిపల్ స్కూల్‌కి అర్బన్ ఎంఈఓను నియమించాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న మున్సిపల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వకుండా జిల్లా పరిషత్ ఉపాధ్యాయులతో నింపడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి వడ్లాన జయప్రకాష్, షేక్ జమీర్ బాషా, షేక్ ఫరిశా, యస్ కాలేషా, ఐ.అంకమ్మరావు, యం.వెంకటస్వామి, కే.ఏడుకొండలు, పి.సాగర్ బాబు, సోంల నాయక్, అట్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి: కమిషనర్

విశాలాంధ్ర-వినుకొండ: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ అన్నారు. రాష్ట్రంలో కోటి మొక్కలు నాటే వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వినుకొండలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఎన్ఎస్పి రోడ్డులోని సాయిబాబా గుడి ఆవరణలో, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో, పలు ప్రాంతాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లు పెంచడం ఎంత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టిపిఒ వెంకట రమణమ్మ, జర్నలిస్టు యార్లగడ్డ చంద్రశేఖర్ ఆజాద్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రభాకర రావు, ఇంగ్లీష్ లెక్చరర్స్ ఎస్.కె. కరీముల్లా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పల్లెలు, పట్టణాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పిలుపునిచ్చారు. స్థానిక నల్లచెరువు వాకింగ్ ట్రాక్‌లో శుక్రవారం నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే మొక్కలను నాటారు. ప్రతిఒక్కరూ ఉద్యమ స్ఫూర్తితో ఒక మొక్క నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలని కోరారు. ఈ మొక్క భావితరాల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేముల జ్యోతి, మాజీ కార్పొరేటర్ మాలకొండయ్య, వేముల శీను, ఆంజనేయ ప్రసాద్, చౌదరి శ్రీను, మల్లంపూడి శ్రీనివాస్, వంగర ఏడుకొండలు, మల్లికార్జున్, వేమారెడ్డి, ఈఈ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని 58,798 మంది పెన్షనర్లకు ఈ నెల 31న నూరు శాతం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడానికి తగిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గుంటూరు నగరంలో సెప్టెంబర్ నెలకు సంబంధించిన పెన్షన్లను ఆగస్ట్ 31వ తేదినే నూరు శాతం పూర్తి చేయడానికి వార్డు సచివాలయ కార్యదర్శుల ద్వారా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని తెలిపారు. నగరంలోని 206 వార్డు సచివాలయాల పరిధిలోని వివిధ కేటగిరిలకు సంబంధించి 58,798 మంది పెన్షనర్లకు రూ.25,04,20,000లను వారి ఇంటి వద్దనే 1410 మంది వార్డు సచివాలయ కార్యదర్శుల ద్వారా అందించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. పెన్షన్ల పంపిణీ సజావుగా జరిగేలా పర్యవేక్షణకు ముగ్గురు డిప్యూటీ కమిషనర్ల ఆధ్వర్యంలో 42 మంది నోడల్ అధికారులను నియమించామన్నారు. పెన్షన్ పంపిణీ ఉదయం 6 గంటల నుంచే ప్రారంభించాలని, ప్రతి గంటకు పంపిణీ చేసిన శాతం జీఎంసీకి తెలియ చేయాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

పురోగతిపై నివేదిక సిద్ధం చేయాలి: పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కోసం ప్రతి వారం హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించి పురోగతిపై నివేదిక సిద్ధం చేయా లని, ఆస్పత్రిలోకి బయట వ్యక్తుల వాహనాలను అనుమతిం చవద్దని, తద్వారా ఆస్పత్రిలో ట్రాఫిక్ సమస్యను కొంత మేర నియంత్రించవచ్చని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులోని ఎంపీ కార్యాలయంలో హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ(హెచ్‌ఏసీ)తో ఆయన రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఇన్ఫెక్షన్ రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దీని కోసం పేషెంట్‌తో పాటు ఒకరు, ఎమర్జెన్సీ అయితే ఇద్దరిని మాత్రమే అనుమతిస్తే ఇన్ఫెక్షన్లను నియంత్రించే అవకాశం ఉంటుందని చెప్పారు. నర్సింగ్ కాలేజీలోని విద్యార్థులను జీజీహెచ్‌లో వలంటీ ర్లుగా తీసుకొని, వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో దళారులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ సమయంలోనైనా రోగులకు మెరుగైన సేవలు అందించాలని, వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులు దూరం

విశాలాంధ్ర-మంగళగిరి : ఏపీఎస్పీ గేట్ సమీపంలోని ఇందిరానగర్‌లో శుక్రవారం గణపతి నగర్‌లోని ఇందిరా నగర్ యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ కమిషనర్ అలీమ్ బాషా, హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష ఇందిరా నగర్‌లోని నివాస గృహాల్లో ప్రజలు ఇంటి పరిసరాలలో నీటి తొట్టెలు, పూలకుండీలు, రోలులలో నిల్వ ఉన్న నీటిలో లెడ్ టార్చితో లార్వాని గుర్తించి నిల్వ ఉన్న నీటిని కిందకు వదిలేశారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది వ్యాప్తి చెందే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం కమిషనర్ అలీమ్ బాషా మాట్లాడుతూ ఫ్రిడ్జ్‌లు, పూలకుండీలు, టైర్లు, కొబ్బరి చిప్పలలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమల వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల సీజనల్ వ్యాధులను దూరం చేయవచ్చన్నారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మలేరియా, డెంగ్యూ వ్యాధి లక్షణాలు కనపడినప్పుడు ప్రజలు సొంత వైద్యం, షాపుల్లో మందులు వాడుతూ నిర్లక్ష్యం చేయరాదని, సమీపంలోని ప్రభుత్వ హెల్త్ సెంటర్‌లో అందించే అన్ని రకాల వైద్య సేవలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కె.శకుంతలాదేవి, అసిస్టెంట్ కమిషనర్ వీఎం లక్ష్మీపతిరావు, ఎంపీహెచ్ఓ వెంకటేశ్వర రావు, నాలుగవ సచివాలయం శానిటేషన్ సెక్రటరీ రాజశేఖర్, ఏఎన్ఎం కవిత, ఆశా వర్కర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్‌లో వరలక్ష్మీ వ్రత వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రత పూజా మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ యూనివర్సిటీ సిబ్బంది, పలువురు విద్యార్థులు సామూహిక వ్రత పూజలు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ నియమబద్ధమైన నడవడిక, క్రమశిక్షణతో కూడిన ఆచరణ, వ్యక్తిగత, వృత్తిగత జీవితాల్లో ప్రాముఖ్యాన్ని తెలియజెప్పడమే వ్రతం ఆంతర్యమన్నారు. వరం అంటే శ్రేష్ఠతని, మనకు దక్కేది ఏదైనా అత్యుత్తమమైనదిగా ఉండాలని కోరుకుంటామన్నారు. అలాగే జీవితంలో ఏ బాధ్యతల్ని స్వీకరించినా ఉత్తమంగా నిర్వర్తించాలని, శ్రద్ధ, ఆసక్తులతో చేస్తేనే సత్ఫలితాలు వస్తాయని అన్నారు. ఆశావహ దృక్పథంతో విజయం సాధిస్తే జయలక్ష్మిని, తలపెట్టిన కార్యానికి కావాల్సిన విజ్ఞానం, సమయస్ఫూర్తి, నిర్భయ శక్తులను సంపాదించడం ద్వారా విద్యాలక్ష్మిని ఆరాధించవచ్చునని అన్నారు. తొలుత విఘ్నేశ్వర పూజ అనంతరం వరలక్ష్మీ వ్రతం కొనసాగింది. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య సతీమణి లావు నిర్మల, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

సాదియా అల్మాస్‌కు ఘన సత్కారం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలికి చెందిన అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ షేక్ సాదియా అల్మస్ మరోసారి మెరిశారు. ఈమె తండ్రి మారీస్‌పేటలో పేద ఆటోమెకానిక్. మాల్టా దేశంలో జరుగుతున్న జూనియర్ వరల్డ్ మెన్ అండ్ ఉమెన్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో 57 కిలోల విభాగంలో సాదియా అల్మస్ ఓవరాల్ బంగారు పతకం సాధించారని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కరరావు ప్రెస్‌క్లబ్‌లో జరిగిన అభినందన సభలో వెల్లడించారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు మంత్రి నారాలోకేష్‌ను ఆర్థిక సాయం కోరగా ఫ్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరిట రూ.3లక్షల రూపాయలు ఇచ్చారని కృతజ్ఞతలు తెలిపారు. తెనాలి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన సాధియా భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ తరుపున ఆమెను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గంటా వెంకటేశ్వరరావు, కార్యదర్శి సకల సూర్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరి సకల కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు మద్ది ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవంలో భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమం చేపట్టిందని, ప్రజలందరూ భాగస్వాములు అయ్యి మొక్కలు నాటాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. శుక్రవారం ఏపీ వన మహోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీరామ్ నగర్‌లో మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది ప్రతి ఇంటిని, ప్రతి ఊరును పచ్చదనంతో ఉండేలా ప్రజలందరూ ఒక్కొక్కరు ఒక మొక్క నాటాలనీ, పర్యావరణాన్ని కాపాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ టీడీపీ అధ్యక్షుడు సుభాని, పలుపులేటి నరసింహారావు, కురంగి శ్రీను, అమృతరావు,రామ్ ప్రసాద్, మల్లె ఈశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

బస్సులు ఇతర అవసరాలకు వాడరాదు

విశాలాంధ్ర-గుంటూ రు వైద్యం : జిల్లాలోని స్కూల్, కాలేజీ విద్యా సంస్థలకు చెందిన బస్సులు కేవలం స్కూల్, కాలేజీ విద్యార్థులను చేరవేసేందుకు మాత్రమే వాడాలని, అలా కాకుండా ఇతర అవసరాలకు ఉపయోగిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ షేక్ కరీం హెచ్చరించారు. స్కూల్, కాలేజీలకు చెందిన వాహనాలను ఇతర కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు వస్తున్న ఫిర్యాదుల మేరకు శుక్రవారం స్కూల్ బస్సు యాజమాన్యంతో డీటీసీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్, కాలేజీ బస్సులు విద్యార్థులను కాకుండా ఇతర కార్యక్రమాలకు వాడితే కేసులు నమోదు చేసి కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులకు వర్తించే టాక్సులు విధిస్తారని హెచ్చరించారు. టాక్సులు విధించటంతో పాటు అలా నిర్లక్ష్యంగా తిరిగిన బస్సులను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఆర్టీఓ గోపాల్, ఎంవీఐలు మల్లీశ్వరి, గంగాధర్, ప్రసాద్, బస్సు యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

నిరంతర ప్రజాసేవకుడు దేగల

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : టీడీపీ గుంటూరు నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్ జన్మదిన వారోత్సవాలలో భాగంగా దేగల జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ నెల 5న ఆయన జన్మదినం అయినప్పటికీ దేగల యూత్ సునీల్, హనీఫ్ ఆధ్వర్యంలో జన్మదిన వారోత్సవాలలో నిర్వహించనున్నారు. స్థానిక గోరంట్లలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు యర్రగోపు నాగేశ్వరరావు మాట్లాడుతూ నిరంతర ప్రజాసేవకులు దేగల ప్రభాకర్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభాకర్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని దేగల యూత్ సునీల్, హనీఫ్ రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్, బొక్కిసమ్ శివరాం, మేకల బాబురావు, నిశంకరరావు అమర్నాధ్, కొండేపు శేఖర్, సదా, ఆంజనేయులు, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.